జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 25 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 201 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:14 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

**మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం**

**సుప్రీం కోర్టు స్పష్టీకరణ**

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి): అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం

మిగతా1 2లో..

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

**హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జీసీసీ ప్రారంభం**

**హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు**

హైదరాబాద్,సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల

మిగతా 2లో..

# బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

**ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం**

**రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు**

**ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు**

**కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడి**

**కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర కేబినెట్**



న్యూఢిల్లీ,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ-సమావేశంలో తీసుకున్న

మిగతా 12లో..



# ముగింపునకు నాంది



- బీహార్ ఎన్నికలతో మోదీ పాలనకు ముగింపు
- అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బీజేపీ
- ఎన్‌డిఏలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే

పాట్నా,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను

మిగతా 2లో..

# రద్దు తీర్పుపై స్టే

**గ్రూప్-1 విజేతలకు ఊరట**

**పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే**

**సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దుచేసిన ధర్మాసనం**

**అక్టోబర్ 16కు విచారణ వాయిదా**




హైదరాబాద్,సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి): గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా,

మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

**కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు**

హైదరాబాద్,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా...

మిగతా 2లో..

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

**ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం**

**వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం**

**గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా**



హైదరాబాద్,సెప్టెంబర్24 (ప్రజాజ్యోతి): గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

మిగతా 2లో..



## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

**రూ 525.36కోట్ల వ్యయంతో పనులు**

**ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి**

ఖమ్మం,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి): ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మద్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉదృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు,

మిగతా 2లో..

## ఇందిరమ్మ లబ్దిదారులకు నిధులు

**రూ. 1612.37 కోట్లు విడుదల**

హైదరాబాద్, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని

మిగతా 12లో..

## తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్‌గా తెలుగుతల్లి ఫ్లై ఓవర్

**జీహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ తీర్మానం**

హైదరాబాద్, సెప్టెంబర్24(ప్రజాజ్యోతి: తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్‌గా మార్చాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ గా నామకరణం చేస్తూ కార్పొరేషన్‌కు సిఫార్సు చేయాలని జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ-సమావేశం ఆమోదించింది. నగర

మిగతా 12లో..

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

**ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది?**

**చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా?**

**ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు?**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు**



హైదరాబాద్, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి): కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు

మిగతా 12లో..

# సంపాదకీయం

## పన్నుల తగ్గింపు.. సంస్కరణ అవుతుందా?

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనస మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్నప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది. జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు- చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్‌ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

# రద్దు తీర్పుపై స్టే



మొదటిపేజీ తరువాయి..

జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం



మొదటిపేజీ తరువాయి..

నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు.

వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యూమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రి-టైనింగ్ వాల్ తో పాటు-, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ కఒఃు నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలంలో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ పక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు-, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటు-ంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీ-టైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

# ముగింపునకు నాంది

మొదటిపేజీ తరువాయి..

ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు.



## గ్రూప్-1 మెయిన్స్‌పై హైకోర్టు తీర్పు

### బీజేపీ, బీఆర్ఎస్, విమర్శకులకు చెంపపెట్టు

### కాంగ్రెస్ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి): గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలపై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం ఇచ్చిన తీర్పు విమర్శకులకు కనువిప్పుకావాలని కాంగ్రెస్ తెలిపింది. ఈ అంశంపై అధికార కాంగ్రెస్ పార్టీ స్పందించింది. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని బద్నాం చేద్దామనుకున్న వాళ్లకి.. ఈ కోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. గ్రూప్ -1 ర్యాంకర్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాదు.. ఈ పరీక్షల రద్దు చేయడం ద్వారా ర్యాంకర్ల తల్లిదండ్రులను తీవ్ర ఆవేదనకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. బీఆర్ఎస్ పార్టీ ఒక్క గ్రూప్ -1 పోస్టు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉద్యోగాలు రాకుండా అడ్డుకొని.. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటు-న్నారంటూ బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. అలాంటి వేళ.. కోర్టు తీర్పుతో న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని సామా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గ్రూప్ 1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని.. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలను రద్దు చేయాలంటూ కొందరు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. ఈ పరీక్షల జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయించాలని.. లేకుంటే ఆ పరీక్షలను రద్దు చేసి తాజాగా నిర్వహించాలంటూ కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయించింది.

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిట- సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు-చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు- చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు-) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ-, స్లపై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ-సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ- సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ- సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ- సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు-, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని



డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ-ఆర్ తెలిపారు.

కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్కర్లల్ల÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు-ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు-ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

మొదటిపేజీ తరువాయి..

బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై న్యాయ విచారణ

న్యూఢిల్లీ,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఎఫ్‌ఐపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్‌ఐపీ రాసింది. ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమాదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి విరించింది. ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్‌ఐపీ ఆక్షేపించింది. ఈ ఏడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని సెకన్లకే విమానం హాస్టల్ భవనంపై కుప్పకూలింది. దీంతో ఒక్కరు మినహాయించి.. విమాన ప్రయాణికులతోపాటు- హాస్టల్‌లో భోజనం చేస్తున్న మెడికోలు సైతం మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం 260 మందికి పైగా మరణించారు. దీంతో ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు వివాదంలో చిక్కుకుంది. పైలట్ తప్పిదమే కారణమన్నట్లుగా ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపి.. అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఎఫ్‌ఐపీ పేర్కొంది.


తెలంగాణ ప్రభుత్వము

జిల్లా మార్కెటింగ్ అధికారి వారి కార్యాలయం, జయశంకర్ భూపాలపల్లి

ఆసక్తి వ్యక్తీకరణ

నెం. డిఎంఒ(జెఎస్‌బి)/1/2025 తేది: 24.9.2025

ధాన్యం సేకరణ కేంద్రాలకు పంపిణీ చేయుట కొరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు టార్పలిన్లు (1368 నెం.లు), డిజిటల్ మాయిశ్చర్ మీటర్లు (67 నెం.లు), ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేల్స్ (89 నెంబర్లు) & ఆటోమాటిక్ ప్యాడీ క్లీనర్లు (86 నెం.లు) యొక్క సరఫరా కొరకు స్వల్పకాల ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానించబడుచున్నది. ఆసక్తి వ్యక్తీకరణ సమర్పించుటకు చివరి తేది 6.10.2025న మ. 12.00 గం.ల వరకు లేదా అంతకన్నా ముందు. వివరాలను డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్, జయశంకర్ భూపాలపల్లి వారి కార్యాలయం, సెల్ : 7330733468 నుండి పొందవచ్చును.

సం/- జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, జయశంకర్ భూపాలపల్లి

R.O.No.8594-PP/CL/ADVT/1/2025-26, Date:24.09.2025

## శివాజీ నగర్ అంగన్వాడీలో పిల్లలకు వ్యాక్సిన్ కార్యక్రమం



ఖానాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు రొటీన్ గా జరిగే వ్యాక్సిన్ కార్యక్రమం బుధవారం జరిగింది ఈ సందర్భంగా జీరో వయసు నుండి 10 సంవత్సరాల పిల్లలకు భవిష్యత్తులో ఇతర రుగ్మతలు వ్యాధులు సోకకుండా ఈ వ్యాక్సిన్ పనిచేస్తుంది అన్నారు ఈ మేరకు రెండు సంవత్సరాలలోపు శిశు మంత్రరాజం మనస్వి కి వ్యాక్సిన్ వేశారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మీరాబాయి హెల్త్ అసిస్టెంట్ నారాయణ ఏఎన్ఎం పద్మ ఆశా వర్కర్ సుప్రియ అంగన్వాడి టీచర్ వరలక్ష్మి ఆయా పుష్పలత తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ వాడితే జరిమానా తప్పదు

**- మున్సిపల్ సిబ్బంది వ్యాపార సముదాయాల్లో దాడి**



ఖానాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు వ్యాపార సముదాయాలు కూరగాయల చిరు దుకాణాలలో ప్లాస్టిక్ పై దాడి చేయడం జరిగిందని మున్సిపల్ అధికారులు తెలిపారు పర్యావరణం కాలుష్య%ళి% తొ పాటు మానవాళికి అనారోగ్యాన్ని కలిగిస్తున్న ప్లాస్టిక్ ను వెంటనే నిషేధించాలని ప్లాస్టిక్కు వినియోగించిన అమ్మిన పలువురి యజమానులపై ఫైన్ వేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పోశెట్టి ఇన్వాల్వ్మెంట్ ఇంజనీర్ చేతన్ సానిటేషన్ సూపర్వైజర్ మానాల శంకర్ సిబ్బంది నరేందర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న నారి శక్తి పోలీసులు



ఖానాపూర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ పట్టణంలోని ఏఆర్ఎస్ కళా శాలలో జరిగిన బతుకమ్మ సంబరాలు జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు నారి శక్తి ఆధ్వర్యంలో ఆడ పోలీసులు బతుకమ్మ సంబరాలు బుధ వారం పాల్గొని ఆడి పాడారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం అయినా బతుకమ్మ మహిళలకు అత్యంత ఇష్టమైన పండగ కొలవబడుతుంది తిరక్క పూలను పేర్చి బతుకమ్మగా చేసి బతుకునీయవమ్మా అంటూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడుతూ పాడుతూ చూపారులను నారిశక్తి పోలీసులు ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మహిళ ఇన్స్పెక్టర్ జ్యోతి మణి తో పాటు మహిళా పోలీసులు మల్లేశ్వరి నర్మదా తదితరులు పాల్గొన్నారు ఈ మేరకు ఏఆర్ఎస్ కళాశాల యజమాన్యం విద్యార్థినిలచే బతుకమ్మ సంబరాల్ని జరిపారు.

## అప్పుల బాధ భరించలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి




ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామానికి చెందిన గడ్డం ఎల్లయ్య అనే వ్యక్తి అప్పుల బాధ తట్టుకోలేక అదే గ్రామంలో గల కొండేరి రాజేశ్వర్ మామిడి తోటలో మామిడి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు ఖానాపూర్ ఇన్స్పెక్టర్ రాహుల్ గైక్వాడ్ తెలిపారు. మృతుడికి గత రెండు నెలల క్రితం పాము కాటు వేయగా ఆ చికిత్స కోసం అధిక డబ్బులు కావడంతో అప్పులు చేసి కట్టలేక జీవితంపై విరక్తి చెంది మృతి చెందాడని అన్నారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**





నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) : బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇప్పటి వరకు మంజూరైన ఇండ్లు, మార్కౌట్, బేస్‌మెంట్ తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నెల 30 లోపు అనుమతులు పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తిచేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి దశకు సంబంధించిన ఫోటోలను నిబంధనల ప్రకారం సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల పట్టణంలో ఘనంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలు







మంచిర్యాల, 24, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల పట్టణంలో ఘనంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను సూర్యనగర్, రాంనగర్, ఎల్ఐసి కాలని, హమాలి వాడ, పాత మంచిర్యాల తదితరప్రాంతాల్లో దుర్గా దేవి అమ్మవారిని నెల కొలిపి ఉత్సవ కమిటి నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా మంచిర్యాల పట్టణంలో గత మూడు రోజులుగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి పేరున పూజలు చేయగా, రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి పేరున పూజలు చేశారు. ఇక మూడవ రోజైనా బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో ఉన్న దుర్గామాతకు పూజలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సూర్య నగర్ లో శ్రీ సూర్య నగర్ దుర్గా మండలి ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం శాకంబరిదేవిగా అమ్మవారికి పూజలు చేశారు. వివిధ రకాల కూరగాయలతో మాలలు తయారు చేసి అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య నగర్ దుర్గా మండలి కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం అందరికీ ప్రసాద వితరణ చేశారు. ఈ పూజలను పురోహితులు జ్యోతిష్య శిరోమణి బిర్దాన్కితులు మహానంది అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ పూసాల విజయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, అందరు సహకారంతో సూర్య నగర్ లో దుర్గామాత ఆశీర్వాదంతో ఉత్సవాల నిర్వహిస్తున్నామని ఒక్కో రోజు ఒక్కో విధంగా పలు రూపాలతో వెలిసిన అమ్మవారికి పూజలు చేస్తున్నామని 11 రోజులపాటు అనగా అక్టోబర్ 2 వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల నడిబొడ్డున రాంనగర్ లో గల దుర్గామాత ఆలయంలో కూడా ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడా గత మూడు రోజులుగా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గుడి లోపల ఉన్న దుర్గామాతకు ప్రతిరోజు ధూప ,దీప,నైవేద్యాలను సమర్పిస్తున్నారు. ప్రత్యేకంగా గుడి ముందర టెంట్ వేసి విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం భక్తులు అధిక సంఖ్యలో దుర్గామాతను దర్శించుకుని తమం మొక్కలను చెల్లించుకుంటు, కోరికలను కోరుకుంటున్నారు.

# 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

**సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వుల విడుదల**



మంచిర్యాల, 24, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి - 1 గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం బుధవారం ఉత్తర్వులను విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31, అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిం దిగా జనరల్ మేనేజర్ (పర్సనల్), ఐ ఆర్అండ్ పిఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు.

**ఏరియాల వారీగా :** రామగుండం-2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించటం జరుగుతుంది. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం-3 %ఇ% అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించనున్నట్లు తెలిపారు.

# మోదీ జీఎస్టీ శ్లాబులను తీసేసి, దేశ ప్రజలను దసరా కానుకగా అందించారు

**- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణల వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక లబ్ధి**


**- పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే**






మంచిర్యాల, 24, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : జీఎస్టీ శ్లాబులను తీసేసి కేవలం 5, 18 శ్లాబుల విధానం తీసుకవచ్చి దేశ ప్రజలను దసరా కానుకగా మోదీ అందించారు అని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణల వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరిందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు .ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల తీసుకువచ్చిన నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు చేకూరే లబ్ధి పై బుధవారం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని పలు విషయాలను వెల్లడించారు. సమావేశానికి ముందుగా పాల్వాయి హరీష్ బాబు స్థానిక వెర హీరో టూ వీలర్ షో రూమ్ ను సందర్శించి అక్కడ జీఎస్టీ వల్ల తగ్గిన వాహన ధరలను షో రూం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వాహనాలు కొనుగోలు చేయడానికి షో రూమ్ కు వచ్చిన కస్టమర్లను జరిగిన లబ్ధి ని అడిగి తెలుసుకున్నారు. జీఎస్టీ తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూర్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో హరీష్ బాబు మాట్లాడారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తీసుకువచ్చిన నూతన జీఎస్టీ విధానం వల్ల అన్ని వర్గాల ప్రజలందరికీ ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. గతంలో ఉన్న 5, 12,18,28 శాతం జీఎస్టీ శ్లాబులను తీసేసి కేవలం 5, 18 శ్లాబుల విధానం తీసుకవచ్చి దేశ ప్రజలను దసరా కానుకగా మోదీ అందించారన్నారు. 2014 ముందు యూపీఏ ప్రభుత్వ హయాంలో అనేక రకాల పన్నులు తీసుకవచ్చి దేశ ప్రజలను దోచుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, వారికి మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల పై మాట్లాడే హక్కు లేదన్నారు. జీవిత, ఆరోగ్య భీమా పై నున్న శాతం పన్ను, నిత్యావసరాల సరుకుల పై 5 శాతం శ్లాబులోకి తేవడంతో ప్రజలందరి లబ్ధి చేకూరుతుందని , అన్ని రకాల వస్తువుల పై జీఎస్టీ భారం తగ్గింది మోదీ ప్రజలందరికీ ఆర్థిక లబ్ధి చేకూర్చినందుకు , ప్రజలందరూ జీఎస్టీ సంస్కరణలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దుర్గం అశోక్, ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర రావు, ముత్తె సత్తన్న, కమలాకర్ రావు, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, రాచర్ల సంతోష్, వైద్య శ్రీధర్, పల్లె రాకేష్, కుర్రె చక్రవర్తి, మంత్రి రామన్న, కాశెట్టి నాగేశ్వర్ రావు, రాచకొండ సత్యనారాయణ, మెరిడికొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, చిరంజీవి, రాజబాబు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే - మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





నిర్మల్, సెప్టెంబర్ 24,(ప్రజాజ్యోతి) : నిర్మల్ కేంద్రంలో ఈరోజు పట్టణ అభివృద్ధికి భారీగా 57 కోట్ల రూపాయల నిధులు మంజూరుకు కృషి చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి బీజేపీ పట్టణ నాయకులు ప్రియదర్శిని నగర్ లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని నగర్ లోని ఎన్ టీ ఆర్ మార్గ్ లో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకులు పట్టణ సుందరీకరణ పేరిట నిధులను పక్కదారి పట్టించి ధనార్జన చేసుకున్నారని అన్నారు. ఫుట్ పాత్ ల నిర్మాణం పేరిట నిధులను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. నిర్మల్ పట్టణంలో రోడ్లు డ్రైనేజ్ ల నిర్మాణానికి గతంలో ఎన్నడు లేని విధంగా 57 కోట్ల నిధుల మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేయడం హర్షణీయం అన్నారు. ఇందులో సీసీ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణానికి 15 కోట్లు, కేంద్ర ప్రభుత్వ స్వచ్ భారత్ మిషన్ పథకం ద్వారా 42 కోట్లతో ఎస్‌టీపి ప్లాంట్‌ల ఏర్పాటుకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, జిల్లా బి జె వై ఎమ్ అధ్యక్షులు ఒడిసెల అర్జున్, ప్రియదర్శిని నగర్ వార్డ్ నాయకులు గంజి రాజు, సీనియర్ నాయకులు ఆడెపు సుధాకర్,యువ నాయకులు జుట్టు దినేష్, శ్రీరామోజు నరేష్, కొండాజి శ్రావణ్, ఒడ్నాల రాజు, కన్నా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామ రక్ష





జన్నారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) : జన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోజున మంచిర్యాల జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యం లో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగం గా మహిళల కోసం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరం లో స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రావ్య, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రీతి లు మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలకు, చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామ రక్ష అని, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం బాగుంటుందని, స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం నిర్వహించే వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి హెల్త్ సూపర్వైజర్లు ఎం.ఎల్. హెచ్.పి లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కోల్ ఇండియా పోటీలకు స్కై జిమ్ బాడీ బిల్డర్లు





మంచిర్యాల, 24, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : మహా రాష్ట్రలోని నాగపూర్‌లో అక్టోబర్ నెలలో జరగనున్న కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి స్కై జిమ్ బాడీ బిల్డర్లు ఎంపికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి సిఈఆర్ క్లబ్‌లో మంగళవారం జరిగిన సింగరేణి కంపెనీ బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి ఉద్యోగులైన జనగామ మొగిలి 75 కిలోల విభాగంలో, పెసరి అర్జున్ 70 కిలోల విభాగంలో ప్రథమ స్థానం పొంది కోల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యారు. అలాగే పులి శెట్టి కృష్ణ స్వామి 55 కిలోల విభా గంలో పాల్గొని ద్వితీయ స్థానం పొందారు. వీరు గత కొన్ని సంవత్సరా లుగా స్కై జిమ్‌లో శిక్షణ పొందుతున్నారు. కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన వీరిని జిమ్ కోచ్ పన్నాల సదానందం, జిమ్ నిర్వాహకులు సిర్ర బాలకృష్ణ, జంబోజు చంద్రశేఖర్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## పూలే అందించిన ఎజెండాతో ప్రజలు ఉద్యమించాలి

**- మంచిర్యాలలో సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ సంబరాలు**



మంచిర్యాల, 24, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : సమాజంలోని మెజార్టీ వర్గాల సమాన హక్కుల సాధన కోసమే మహాత్మా పూలే "సత్య శోధక్ సమాజ్ "సంస్థను స్థాపించాడని వివిధ బీసీ సంఘాల నాయకులు తెలిపారు. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాలలో జరిగిన సత్యశోధక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో వారు పాల్గొన్నారు. 1873 సెప్టెంబరు 24న జరిగిన సత్యశోధక్ సమాజ్ స్థాపన దేశ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిందని, నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతోపాటు రైతులు, కూలీలను హక్కులకోసం సంఘటితపరిచేందుకు ఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడన్నారు. విగ్రహారాధనను, కుల వ్యవస్థను, బ్రాహ్మణాధిక్యతను ప్రశ్నించాలని పూలే ప్రజలకు తెలిపాడని, మూఢాచారాలను ఖండిస్తూ ప్రజల్లో హేతువాద ధోరణులను పెంపొందింప జేయడానికి సత్య శోధక్ సమాజ్ సభ్యులు పాటుపడ్డారని అన్నారు. మహాత్మా పూలే అందించిన ఉద్యమస్ఫూర్తితో.. నేటి కాలపు పోరాటాలను చేపట్టడానికి బీసీ బిడ్డలు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జాతీయస్థాయి కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బీసీ ఎజెండాతో కొనసాగే రాజకీయాలకే బీసీ బిడ్డలు మద్దతునిస్తారని, సెంటిమెంటు రాజకీయాలతో బీసీలకు నష్టమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సత్య ప్రచారక్ సమాజ్ నాయకులు మొగిలి లక్ష్మణ్, రిటైర్డ్ జడ్జి కనికరపు రాజన్న, సామాజిక ఉద్యమ నాయకులు కామెల్ల జయరావు, సింగరేణి ఐక్యవేదిక నాయకులు పెద్దపల్లి కోటిలింగం, నీరటి రాజన్న, కైలాసం, బుస్స యాదగిరి, అన్నం రమేష్, చలమల్ల అంజయ్య, పాటి రాజు, మోతె రామదాసు, చిట్టవేన రాజు, పున్నం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంశాలపై సమావేశం..



బెజ్జూర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) : మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పలు అంశాలపై గురించి కార్యక్రమం నిర్వహించారు ఎంపిడిఓ బండారి ప్రవీణ్.మాట్లడూతు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం . గ్రామపంచాయతీ పరిధిలో శానిటేషన్. త్రాగు నీరు విద్యుత్ దీపాల ఏర్పాటు.బతుకమ్మ దగ్గర సౌకర్యాలు. తదితర అంశాలపై చర్చించారు.పలు వివరాలను ఎంపిఓ గౌరి శంకర్ సూచించారు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధతో దుర్గామాతకు పూజలు

**– మూడవరోజు అమ్మవారు అన్నపూర్ణ వతారంలో భక్తులకు దర్శనం**





**దేవరకద్ర సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాలను రంగురంగులతో పూలతో అలంకరణ చేశారు. స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు వాసవి మాతకు భక్తితో పూజలు చేసి పట్టు వస్త్రాలతో అలంకరించారు. భక్తులకు అన్నపూర్ణ అవతారంలో దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక శివాలయం ప్రాంగణంలో అమ్మవారికి అర్చకులు పూజలు చేశారు. తదుపరి అటు వస్త్రాలతో పూలతో అలంకరించారు. అక్కడ కూడా అమ్మవారు అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కూడా అర్చకులు అమ్మవారికి పూజలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించారు. అక్కడ కూడా అమ్మవారు అన్నపూర్ణ అవతారంలో దర్శనమిచ్చారు. అదేవిధంగా మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో కనకదుర్గ దివ్య క్షేత్రం నందు అమ్మవారికి అర్చక పూజలు చేసి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొత్తం మీద మొదటి రోజు అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ అవతారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. భక్తులు కూడా అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి పల్లి గ్రామంలో ప్రతాప్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.

# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

**– రైతులందరికీ**
**పారదర్శకంగా యూరియా అందేలా చర్యలు**
**– క్షేత్రస్థాయిలో యూరియా పంపిణీపై కఠిన నిఘా**
**–నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 24 (ప్రజాశక్తి జిల్లా ప్రతినిధి)** డీలర్లు యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని, రైతులందరికీ యూరియా అందేలా చర్యలు చేపట్టుతామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా, తాడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార యూరియా పంపిణీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా కేంద్రం వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు రైతులు తమ వ్యవసాయ పంటల సాగు విస్తీర్ణం, యూరియా వినియోగం తదితర వివరాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎరువుల కోసం ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ప్రతి రైతుకూ అవసరమైన యూరియా అందుబాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రైతులకు భరోసా కల్పిస్తూ, ప్రతీ రైతుకు అవసరమైన యూరియా ఎరువు సమృద్ధిగా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులందరికీ పారదర్శకంగా యూరియా అందేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతుల వివరాలు సేకరించి వాటిని ఆన్లైన్ మిషన్, రిజిస్టర్లో నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిత్యం యూరియా పంపిణీపై అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధుల్లో ఉండి పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా యూరియా సరఫరా సక్రమంగా జరిగి, ప్రతి రైతుకు అవసరమైనంత మోతాదులో అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ బాదావత్ సంతోష్ రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు ఎరువుల కొరత గురించి ఆందోళన చెందకుండా, అందరికీ సమానంగా పంపిణీ జరుగుతుందని ఈ సందర్భంగా రైతులకు జిల్లా కలెక్టర్ తెలిపినారు.

# స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి రాస్తారోకో విద్యార్థులు

**– మండలంలో నూతన జూనియర్ కళాశాల భవనం నిర్మించాలని ఏబీవీపీ ఆందోళన**



**కొల్లాపూర్**
**సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ. బుధవారం స్థానిక అంబేద్కర్ చివరస్త లో 167 హైవేపైన.ఏబీవీపీ అఖిల భారత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా దగ్గర పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది, విద్యార్థులకు 8300 కోట్ల కాలర్ షిప్ రియంబర్స్ వెంటనే విడుదల చేయాలి అదేవిధంగా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నిర్మించాలినీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసుల మధ్య విద్యార్థుల మధ్య వాగ్వాదం జరిగింది. ఏబీవీపీ భరత్ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ.ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నిర్మించాలని జూనియర్ కళాశాలలో కనీసం వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విషయం పైన పలుసార్లు. కలెక్టర్కు. డిఐఓకు ,ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఇంతవరకు స్పందిస్తలేరు. అందువలన ప్రభుత్వానికి మరలా గుర్తు చేయాలని విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి లేదా డిఐఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని ప్రభుత్వానికి విద్యార్థుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు,అలాగే స్కాలర్షిప్ రియంబర్స్ విద్యార్థులకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి. అలాగే పెండింగ్ లో ఉన్నది 600 కోట్లు కాదు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు లెక్క చెబుతుంది వాస్తవానికి ఉన్నది 8300 కోట్ల కాలర్ షిప్ రియంబర్స్మెంట్ పెండింగ్ ఉన్నాయి వాటిని వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్ విద్యార్థులకు బిక్ష కాదు ఇది విద్యార్థుల యొక్క హక్కు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, జ్ఞానేందర్, రామకృష్ణ, చందు ఏబీవీపీ నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో భక్తులు దుర్గామాతకు పూజలు

**– మూడవరోజు భక్తులకు అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనం**



**ంకొల్లాపూర్, సెప్టెంబర్ 24 గురువారం, ప్రజా జ్యోతి** కొల్లాపూర్ పట్టణ లో మహబూబ్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న సమీవృక్షం కింద ఉన్న దేవాలయ మండపంలో. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అమ్మవారికి మండపం లోపల పూల అలంకారంతో అదేవిధంగా పది రూపాయల నోట్ల దండలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనం. భక్తులు అమ్మవారికి పట్టు వస్త్రాలతో పూజలు అభిషేకాలు సమర్పించుకుంటున్నారు. మళ్లీ వచ్చే సంవత్సరం వరకు మమ్ములను పాడిపంటలతో సుఖశాంతులుగా జీవించాలని దీవించండి అమ్మ అని భక్తులు వేడుకుంటున్నారు కార్యక్రమంలో. భక్తులు చిన్నారులు. ఆలయ కమిటీ. తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ సేవేంద్ర ప్రతాప్**





**దేవరకద్ర సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సేవేంద్ర ప్రతాప్ కోరారు. బుధవారము మండల పరిధిలోని గురకొండ గ్రామంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ను ఆయన తనిఖీ చేశారు. ప్రతిరోజు హెల్త్ సబ్ సెంటర్లు తెరిచి ఉండాలని ప్రజలకు వైద్య సిబ్బంది వారు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు. అలాగే అక్కడ ఉన్న హాజరు పట్టికను ఆయన పరిశీలించారు. తదుపరి మండల కేంద్రంలో పాత ఆస్పత్రి స్థలాన్ని ఆయన పరిశీలించారు. పాత ఆస్పత్రి వద్ద శుభ్రం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ దీపిక వైద్య సిబ్బంది వారు పాల్గొన్నారు.ం

# ప్రతి క్షయ రోగి సంపూర్ణ చికిత్స తీసుకోవాలి





**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** క్షయ రోగులు చికిత్సలో మందులతో పాటు మంచి బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకుంటేనే వ్యాధి నుంచి తొందరగా కోలుకుంటారని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. బుధవారం బిజినేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ రోగులకు పోషకాహార కిట్లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ పోషకాహార కిట్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో,భవిష్య భారత్ ట్రస్ట్ మరియు వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఈ పోషకాహార కిట్టులను అందిస్తున్నామన్నారు.క్షయ రోగులకు వ్యాధినిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుందని, క్షయ రోగులు మందులతో పాటు,మాంసకృతులు కలిగిన బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల క్షయవ్యాధినుంచి తొందరగా కోలుకుంటారని ప్రతి పోషకాహార కిట్టులో 1.5 కిలోల కందిపప్పు, 1 కిలో పల్లీలు,అరకిలో బెల్లం,మూడు కిలోల గోధుమపిండి,ఒక లీటర్ సన్ ఫ్లవర్ ఆయిల్,1 కిలో ప్రోటీన్ పౌడర్ ఉంటాయన్నారు.తెల్కపల్లి, తిమ్మాజీపేట,నాగర్ కర్నూల్, మండల కేంద్రాల్లో 227 క్షయ వ్యాధి రోగులకు పోషకాహార కిట్లను అందజేస్తున్నామన్నారు. లట్టుపల్లి, బిజినపల్లి, పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి రోగులు అధిక సంఖ్యలో పాల్గొని కిట్లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత్ ట్రస్ట్ స్టేట్ మేనేజర్ బాల హనుమంతు,జిల్లా మేనేజర్ అలీ,డాక్టర్. పవన్ కళ్యాణ్,ఎస్.టి.ఎస్ శ్రీను, పర్యవేక్షకులు అశోక్, మంగ, ఆంజనేయులు, వేద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లకుంట శివాలయం పునర్నిర్మాణం కోసం విరాళం



**గద్వాల సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నల్లకుంట శివాలయం గుడి పునఃర్నిర్మాణం రాతికట్టడంతో కొనసాగుతున్నది.ఇట్టి నిర్మాణం కొరకు విరాళాల సేకరణలో భాగంగా బుధవారం చందా సంగాల చెట్టుకింద అయ్యపు రెడ్డి ఇచ్చి దేవస్థానం నిర్మాణానికి సహకరించారు.రాతి కప్పు పై బండల మీద సేఫ్టీ స్లాబ్ మొత్తం నిర్మాణం చేయిస్తానని స్లాబు కు అయ్యే ఖర్చు మొత్తం గురించి చందా రాయడం జరిగింది.రూ.2.51.116 (రెండు లక్షల యాభై ఒక్క వేయి నూటా పదహారు రూపాయలు)చందా వ్రాసినారు.అయ్యపు రెడ్డి కుటుంబానికి ఆ శివుని కృప ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుతూ అయ్యపు రెడ్డి గారి కుటుంబ సభ్యులు అందరికీ ధన్యవాదాలు నల్లకుంట శివాలయం కమిటీ సభ్యులు తెలియజేశారు.విరాళాల సేకరణలో పాల్గొన్న నల్లకుంట శివాలయం కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్, ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్,వెంకట్ రాములు టీచర్,నల్లారెడ్డి,కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి,కార్యదర్శి రాజు వాల్మీకి,బాలాజీ కటిక,మంగలి బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.భక్తులకు పత్రిక పరంగా విజ్ఞప్తి నల్లకుంట శివాలయ గుడి రాతి కట్టడం తో పునఃర్నిర్మాణము కొనసాగుతున్నది.ఇట్టి నిర్మాణం కొరకు దాతలు విరాళాలు ఇవ్వదలచిన వారు నల్లకుంట శివాలయ కమిటీకి తెలియజేస్తే మీ ఇంటికి వచ్చి స్వీకరిస్తాం.కాబట్టి మీరు ఈ గుడి నిర్మాణంలో భాగస్వాములై ఆ శివుని కృప పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుచున్నారు.

# శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో వాసవి మాత



**మల్దకల్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు మూడవ రోజు వైభవంగా జరిగాయి."అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే జ్ఞాన వైరాగ్య సిద్యార్థం భిక్షాందేహిచ పార్వతి"మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్, ఆచారి రవి,చైతన్య, ప్రద్యుమ్నలు విశేష పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పెరుగన్నం నివేదన చేశారు. బుధవారం పూజా దాతలు గుబ్బా వెంకటేష్ అండ్ సన్స్ నీలపల్లి శేషయ్య అండ్ సన్స్,ఎలుకూరు కట్ట కృష్ణయ్య అండ్ సన్స్ బిజ్జారం,గనకల్ నాగయ్య అండ్ సన్స్ దంపతులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

# జనసేన పార్టీ బలోపేతం దిశగా యువత

**– మక్తల్ జనసేన టీమ్**
**డాక్టర్ మణికంఠ గౌడ్ నియోజకవర్గ ఇంచార్జ్**

**నర్వ సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి** నారాయణ జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రంలో బుధవారంతెలంగాణ జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయన నాయకత్వం ఆయన నీతి నిజాయితీ ఆయన నాయకత్వ పటిమ దేశం పైన చూపిస్తున్న గౌరవం అన్ని మతాలను గౌరవిస్తూ హిందూమతాన్ని కాపాడుతూ సనాతన ధర్మ రక్షకుడు గా రెండు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని అభివృద్ధి పథం లో నడవాలని తపన పడే వ్యక్తి కోసం జనసేన పార్టీలోకి సాయి కిరణ్ గౌడ్ చొరవ తో స్వచందంగా పార్టీ లో చేరారు పార్టీ లో చేరినవారు నరసింహ నరేష్ రాము వెంకటేష్ భాస్కర్ ఎం రాము నర్సిములు చందు మహేష్ రాము డి మహేష్ తదితరులు పార్టీ కండువా వేసుకున్నారు,జనసేనపార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూయువత పెద్ద ఎత్తున మక్తల్ నియోజక వర్గం లో జనసేన పార్టీ లో చేరుతున్నారు ఎందుకంటే మా అభిమాని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆయన దేశం ప్రధాని మెచ్చిన నాయకుడు ఎంతో సేవాగుణం ఆపద లో ఉన్న వాళ్లను ఆదుకోవడం రాజకీయం అంటే డబ్బే కాదు డబ్బు లేకుండా రాజకీయం చేయొచ్చు అని చేసి చూయించిన వ్యక్తి యువతరాన్ని తనను నమ్ముకుని ఉన్నవాళ్లను గొప్ప నాయకులను తయారు చేయాలని గట్టి సంకల్పంతో ఉన్న వ్యక్తి సామాన్యుడు కూడా రాజకీయనాయకుడు అవ్వొచ్చు అని నిరూపించిన వ్యక్తి అలాంటి వ్యక్తి వెనకు ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నందుకు ఎంతో గర్వకారణం అని ఆయన అన్నాడు రానున్న రోజుల్లో తెలంగాణ ఇటు మక్తల్ నియోజకవర్గం లో కూడా జనసేనపార్టీ బలోపేతం అవుతుంది అని ఆయన అన్నారుఈ కార్యక్రమం లో రామన్ గౌడ్ గౌడి బాల్రాజ్ రెడ్డి భీమేష్ భీమషేణ పరుశు రాం ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ముగ్గు వేసిన నాయకులు

**దేవరకద్ర సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మీనిగోనిపల్లె గ్రామంలో బోయ మహేశ్వరి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం బుధవారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి నరేందర్ రెడ్డి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## కన్యాకాపరమేశ్వరి
# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : 24 సెప్టెంబర్ ప్రజా జ్యోతి** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా,ఆనందంగా, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కౌన్సిలర్లు,నాయకులు ఉన్నారు.

# దేవి శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే





**హసన్‌పర్తి, సెప్టెంబర్-24(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గౌరవ వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కందువాతో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజును ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా ప్రారంభించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాధీ ముబారక్ పథకాల కింద ఐదుగురు లబ్ధిదారులకు రూ.5 లక్షల 580 చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం రూ.50 లక్షల నిధులు మంజూరు చేశామని, త్వరలోనే పనులు పూర్తి చేసి ఆలయాన్ని సుందరీకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కుమార్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రెడ్డి, చంటి రెడ్డి, రామంచ ఐలయ్య, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బస్తాల కోసం రైతన్నలు ఆగమాగం

**- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముందు రైతులు యురియా కోసం పడి గాపులు**





**రాయపర్తి సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కష్ట కాలం దాపురించింది. వరి నార్లు పోసి సమయానికి యూరియా దొరకక పోవడంతో రైతన్నలు ఏం చేయాలో దిక్కుతోచక బిక్కు బిక్కుమంటున్నారు. తెల్లారిలేసేసరికి భార్యా పిల్లలతో క్యూలైన్లలో రోజుల తరబడి నిలుచున్న ఒక్క బస్తా యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా బస్తాలు లేకపోతే వ్యవసాయం చేయడం ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని యూరియా బస్తాల కోసం రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం , కొలను పెల్లి గ్రామం సహకార సంఘాల ముందు రైతులు తెల్లవారేసరికే బారులు తీరుతున్నారు. యూరియా కోసం రైతులు పడిగాపులు పడుతున్నారు ఒక్క బస్తా అయినా దొరికితే బాగుండు అని చర్చించుకుంటున్నారు. వరుసగా వారం రోజుల నుండి వర్షాలు కురుస్తుండడంతో పొలాలకు యూరియా వెయ్యాలని తండ్లాడు తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా బస్తాల అందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకట్ కందికట్ల నియామకం



**పర్వతగిరి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ (టిడబ్ల్యూజేఎఫ్)వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకట్ కందికట్లను నియమిస్తూ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య తెలిపారు. వరంగల్ నగరంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్లో టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య, అతిథిలుగా సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాజశేఖర్, దయాసాగర్, రఘులు హాజరై వరంగల్ జిల్లా నూతన కమిటీని నియమించడం జరిగింది. వరంగల్ జిల్లా నూతన కమిటీలో కందికట్ల వెంకట్ ను టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు మహాసభల సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ కందికట్ల మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు గాను రాష్ట్ర, జిల్లా యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని,జర్నలిస్టుల సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని వెంకట్ కందికట్ల అన్నారు.

# లైన్మెన్ హనుమంతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలో బుధవారం లైన్ మెన్ మునవత్ హన్మంత్ ఇటీవల ఆన్ డ్యూటీలో జరిగిన ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా, వారిని ఇంటి వద్ద పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్ పిటిసి రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మునావతి నరసింహనాయకు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసమదు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసోసియేట్ ప్రొఫెసర్ రంగిశెట్టి నిర్మలా దేవికి డాక్టరేట్ ప్రదానం

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్ వరంగల్)లో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న రంగిశెట్టి నిర్మలా దేవి పీహెచ్‌డీ పట్టా సాధించారు. హైదరాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టీయూహెచ్) తరపున ఈ డిగ్రీని ప్రదానం చేసినట్లు కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మలా దేవి "డీఎస్-సీడీఎంఏ ఛానెల్స్‌లో బ్లైండ్ ఈక్వలైజేషన్ మరియు మల్టీ యూజర్ డిటెక్షన్ సిస్టమ్స్ విశ్లేషణ మరియు పనితీరు" అనే అంశంపై తన పరిశోధన పూర్తి చేసి థీసిస్ సమర్పించారని తెలిపారు. ఆమె పరిశోధనను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ మాజీ ప్రిన్సిపాల్, ఈసీఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ కె.కిషన్‌రావు మార్గదర్శకత్వంలో నిర్వహించారని వెల్లడించారు. నిర్మలా దేవి భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డీఎస్-సీడీఎంఏ సిస్టమ్ పనితీరును మెరుగుపరచడానికి టెన్సర్ ఆధారిత సిగ్నల్ ప్రాసెసింగ్ విధానం మరియు నిర్మాణాత్మక కోడ్ రూపకల్పనను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు మరింత ఖచ్చితత్వంతో కూడిన కోడ్ అంచనా మరియు మెరుగైన కన్వర్జెన్స్ సాధించడంలో సహకరించనున్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఈ టెన్సర్ మోడల్‌ను మైమో-ఓఎఫ్‌డిఎమ్, 6జీ అల్ట్రా వైడ్ బ్యాండ్ వ్యవస్థలకు విస్తరించే అవకాశాలు ఉన్నాయని వివరించారు. అలాగే, ఈ పరిశోధనలో రూపొందించిన సాంకేతికతలను ఎఫ్‌పిజిఏ, సాఫ్ట్‌వేర్ ఆధారిత రేడియో ప్లాట్‌ఫారమ్‌లపై రియల్ టైమ్‌లో అమలు చేసినట్లు ప్రిన్సిపాల్ అశోకరెడ్డి పేర్కొన్నారు. నిర్మలా దేవి తన పరిశోధన ఫలితాలను ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ శాస్త్రీయ పత్రికల్లో ప్రచురించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, అకడమిక్ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె.వేణు మాధవ్, ఈసీఐఈ విభాగాధిపతి డాక్టర్ కె.శివాని, వివిధ విభాగాల డీన్లు, హెడ్స్, అధ్యాపకులు, సిబ్బంది, పబ్లిక్ రిలేషన్స్ అధికారి డాక్టర్ డి.ప్రభాకరాచారి పాల్గొన్నారు. జెఎన్‌టీయూహెచ్ నుండి పీహెచ్‌డీ డిగ్రీ పొందిన నిర్మలా దేవిని అందరూ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# యూరియా అక్రమ రవాణాపై పటిష్ట నిఘా పెట్టాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో యూరియా సరఫరా, క్రాప్ బుకింగ్, ఉద్యాన పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాపై టాస్క్ ఫోర్స్ టీములు పటిష్టమైన నిఘా పెంచాలని సూచించారు. మండలాల వారిగా యూరియా ఎక్కువగా విక్రయాలు జరుగుతున్న మండలాల నివేదిక అందించాలని ఆదేశించారు. పి.ఏ.సి.ఎస్ కేంద్రాల వద్ద రైతులకు సరిపడేంత యూరియా నిల్వలు ఉంచాలని స్పష్టం చేశారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని టాస్క్ ఫోర్స్ టీంలు ఆకస్మికంగా రిటైల్ షాపుల లో తనికీలు చేపట్టాలని, ప్రైవేటు డీలర్లు కొన్ని చోట్ల బ్లాక్ చేసే అవకాశం ఉందని పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియాకు కొరత లేదని, రాబోయే 15 రోజులు చాలా కీలకమని పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. మొగుళ్ళ పల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ చేయడం జరిగిందని భూసేకరణ చేపట్టిన భూమిలో పంటలు సాగు చేపట్టకుండా అలాగే సాగులో ఉన్న పంటలు త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా నిల్వలు, విక్రయాలపై నివేదికలు ఏ రోజుకారోజు అందచేయాలని ఆదేశించారు. అదనపు సేల్స్ పాయింట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతుల అరి గోస..

**- క్యూలైన్లు కట్టిన రైతులు సమయానికి రాని అధికారులు..**
**- ఫోన్ చేసిన చేసిన రైతులు.. స్పందించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**






**పర్వతగిరి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** రైతుల గోస విని వెంటనే స్పందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పర్వతగిరి మండలం కేంద్రంలో ని కల్లెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రంలోకి వెళ్లి రైతుల దీన స్థితికి చలించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వారికి 1 బస్తా ఇచ్చి మభ్య పెడుతున్నారు అని తెలిపారు. ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం రాక్షసులుగా వేదిస్తున్నారని, కెసిఆర్ హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ దూర్మార్గపాలనలో రైతులు ఎరువులకోసం అధికారుల కాళ్ల పట్టుకుంటే స్థితికి వచ్చారు అన్నారు. ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది. ఎరువుల సరఫరాలో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది. నాడు కెసిఆర్ హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు, కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు అని అన్నారు.

## ప్రాథమిక పాఠశాలల్లోని ప్రి ప్రైమరీ విభాగంలో

# బోధకులు, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం


PRE-PRIMARY LIST : JANGAON DISTRICT

| SL. NO | MANDAL | UDISE | NAME OF THE SCHOOL | No. of Post of Instructor | No. of Post of Aayas |
|---|---|---|---|---|---|
| 1 | PALAKURTHY | 36191101101 | MPPS PALAKURTHY | 1 | 1 |
| 2 | PALAKURTHY | 36191100401 | MPPS GUDUR | 1 | 1 |
| 3 | DEVARUPPULA | 36191200715 | MPPS SINGARAJPALLY | 1 | 1 |
| 4 | DEVARUPPULA | 36191000702 | MPPS KOLUKONDA | 1 | 1 |
| 5 | RAGHUNATHPALLY | 36190501601 | MPPS KANCHANAPALLY | 1 | 1 |
| 6 | RAGHUNATHPALLY | 36190500203 | MPPS QUILASAPUR | 1 | 1 |
| 7 | JANGAON | 36190801901 | MPUPS YASHWANTHPUR | 1 | 1 |
| 8 | JANGAON | 36190802007 | MPPS RAJEEVNAGAR COLONY | 1 | 1 |
| 9 | JANGAON | 36190801301 | MPUPS PASARAMADLA | 1 | 1 |
| 10 | GHANPUR STN. | 36190401203 | MPPS GHANPUR STN. | 1 | 1 |
| 11 | ZAFFARGADH | 36190301301 | MPPS THAMADAPALLY -G | 1 | 1 |
| 12 | KODAKANDLA | 36191200715 | MPPS KODAKANDLA | 1 | 1 |
| | TOTAL: | | | 12 | 12 |

District Collector & Chairman
SS. Jangaon

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని 12 మండలాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతించినందున పాఠశాలలో బోధకులుగా, ఆయాగా రెండు విభాగాలలో పోస్టులు మంజూరు చేసారని, అరులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు లు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ కు కనీస అరతగా ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అరత కలిగి ఉండాలని, బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అరతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, బోధనలో పూర్వ అనుభవం కలవారికి వితంతువులు కు ప్రత్యేక వెయిటేజ్ ఇవ్వబడుతుందన్నారు. ఆయా పోస్ట్ కు కనీస విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలని, జిల్లాలోని సంబంధిత మండలానికి చెందిన గ్రామపంచాయతీ పరిధిలో నివాసం కలిగి స్థానికత పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 సంవత్సరముల నుండి 44 సంవత్సరముల మధ్య వయసు కలిగి ఉండాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుందన్నారు. నియామకాలు పూర్తిగా తాత్కాలికమని గౌరవ వేతనం గా ప్రతి విద్యా సంవత్సరానికి 10 నెలలు మాత్రమే చెల్లించడం జరుగుతుందన్నారు. బోధకులకు 8 వేలు, ఆయా లకు 6వేలు గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని, బుధవారం నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి దరఖాస్తులను అక్టోబర్ 4వ తేదీ వరకు స్వీకరిస్తారన్నారు. పాలకుర్తి మండలం లో ఎంపీపీఎస్ పాలకుర్తి, ఎంపీపీఎస్ గూడూరు, దేవరప్పుల మండలంలో ఎంపీపీఎస్ సింగరాజుపల్లి, ఎంపీపీఎస్ కోలుకొండ, రఘునాథపల్లి మండలంలో ఎంపీపీఎస్ కంచనపల్లి, ఎంపీపీఎస్ ఖిలాషాపూర్, జనగామ మండలంలో ఎంపియుపిఎస్ యశ్వంతపూర్, ఎంపీపీఎస్ రాజీవ్ నగర్ కాలనీ, ఎంపియుపిఎస్ పసరమడ్ల, స్టేషన్ఘన్పూర్ మండలంలోఎంపీపీఎస్ ఘన్పూర్ స్టేషన్, జఫర్గడ్ మండలంలో ఎంపీపీఎస్ తమ్మడపల్లి జి, కొడకండ్ల మండలంలో ఎంపీపీఎస్ కొడకండ్ల పాఠశాలల్లో ఒక బోధకులు ఒక ఆయా పోస్ట్ చొప్పున ఉన్నాయని తెలిపారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సత్తాచాటాలి

**- కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది**
**- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పర్వతగిరి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలో ముఖ్య కులస్తులు, పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి రానున్న స్థానిక ఎన్నికల జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌ల గురించి ముఖ్య సూచనలు దిశానిర్దేశం అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బోగస్ మాటలతో ఏర్పడిన ప్రభుత్వ తీరు పనితనం బాగా ప్రజలకు అర్థం అయ్యింది అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సత్తా చాటాలి కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. బోగస్ 420 హామీలు ఇచ్చి రైతులను, నిరుద్యోగులను ప్రజలను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి అని ప్రజలు కంకణం కట్టుకున్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించడం పక్కా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు, యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ సర్కిల్ తనిఖీ చేసిన కాటారం డిఎస్పి



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్కిల్ ఆఫీస్లో డిఎస్పి సూర్యనారాయణ బుధవారం రోజున తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ సంబంధించిన ఫైల్స్, కేసులు, నేర నియంత్రణ విచారణ ప్రక్రియ సంబంధించిన పలు సూచనలు అధికారులకు చేస్తూ ఫైళ్లను క్షుణంగా పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్ మరియు ఎస్సై శశాంక్ పాల్గొన్నారు.

# మడికొండలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాల ఏర్పాట్లు



**కాజీపేట, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ రామలీల మైదానంలో జరగబోయే బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొబ్బరి కాయ కొట్టి శుభ్రపరిచే పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "దసరా ఉత్సవాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాల ప్రతీక. భక్తిశ్రద్ధలతో పాటు సాంస్కృతిక వైభవం నిండిన వాతావరణంలో జరగాలని కృషి చేస్తాం. విద్యుత్, నీరు, పారిశుధ్యం, భద్రత, పార్కింగ్, ట్రాఫిక్ వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం" అని చెప్పారు. ప్రజా భాగస్వామ్యం విజయానికి మూలమని గుర్తుచేస్తూ, స్థానికులు, కమిటీ సభ్యులు, అధికారులు కలసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు రాష్ట్ర మహిళలందరికి ఇవ్వాలి

**- రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**



**హసన్ పర్తి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం బతుకమ్మ కానుకగా అందించే చీరలను తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు పంపిణీ చేయాలని రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యురాలు, మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్ చేశారు. హసన్ పర్తి మండల కేంద్రంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం కేవలం మహిళా పొదుపు సంఘాల సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేస్తుందనే ప్రచారం జరుగుతోందని, ఇది సరైన పద్ధతి కాదని తీవ్రంగా విమర్శించారు. కొంతమందికి మాత్రమే చీరలను ఇచ్చి, మరికొంత మందిని విస్మరించడం ఒక రకంగా వారిని అవమానించడమేనని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పును గుర్తించి, రాష్ట్రంలోని అన్ని మహిళలకు చీరలను అందజేయాలని ఆమె స్పష్టం చేశారు. కొంతమందికి మాత్రమే ఇవ్వడం వల్ల లాభం కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని, ఈ విషయాన్ని పాలకులు సీరియస్‌గా పరిగణించాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. ఈ సమావేశంలో దొమ్మాటి ప్రవీణ్‌కుమార్, కౌసల్య, రమా, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి గ్రామ నూతన పంచాయతీ భవన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే






**హసన్‌పర్తి, సెప్టెంబర్-24 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం మడిపల్లిలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న గ్రామ పంచాయతీ నూతన భవన పనులను వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం పరిశీలించారు. భవన నిర్మాణ నాణ్యతను సమీక్షించిన ఆయన, కచ్చితమైన ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా భవనం రూపుదిద్దుకోవాలని సూచించారు. తరువాత గ్రామంలోనే పంట పొలాల కోసం బావి తవ్విస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి గాయపడిన రైతు బుర్ర సుధాకర్ నివాసానికి వెళ్లి ఆయనను ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, సుధాకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సదుపాయాలు అందేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర సుమలత, విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మండల నాయకులు మాట్లా విష్ణు, రామంచ ఐలయ్య, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు..

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**పర్వతగిరి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల గ్రామీణ నాయకులు, కార్యకర్తలు, వేణుగోపాలస్వామి యూత్ సభ్యులు, నాయకు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చు తిరుమల రావుకు నివాళులర్పించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

తుంగతుర్తి, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన సీఈవో ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బచ్చు రాఘవేంద్రరావు తండ్రి బచ్చు తిరుమల రావు



అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. కాగా, బుధవారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆయన నివాసానికి చేరుకొని తిరుమల రావు భౌతిక దేహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుండ గాని దుర్గయ్య, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, గోపగాని రమేష్, శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్, వీరోజి, గుడిపాటి వీరయ్య, గునీగంటి యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని 36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫరూఖ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డి మార్ట్



వెనుక శ్రీనివాస కాలనీలో సూర్య సేన యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రులు మూడో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద జటంగి రవి రమణ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దానాలన్నింటిలో అన్నదానం గొప్పదని అన్నారు.దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మురళి,మహేష్,రాకేష్, సందీప్, నాగేశ్వరరావు, బూర రాములు,పృథ్వి,నాగయ్య,సతీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని వైద్య శిబిరం ఏర్పాటు : సూదగాని శివ కౌశిక్ గౌడ్

తుంగతుర్తి, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి): గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు సూదగాని శివ కౌశిక్ గౌడ్





అన్నారు. కామినేని ఆసుపత్రి వారి సహకారంతో మండల పరిధిలోని వెంపటి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు శివ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్తులకు వైద్య సిబ్బంది వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా శివ కౌశిక్ గౌడ్ మాట్లాడుతూ.. మనిషి వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉన్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రజల వద్దకు వైద్యం తీసుకువచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, టీ.పీసీసీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు మాదర బోయిన రవి, గ్రామ కాంగ్రెస్ నాయకులు సుధగాని రాజయ్య,అబ్బగాని సత్యనారాయణ, బాష బోయిన వెంకన్న , సగ్గం నర్సయ్య , బోల్ల నర్సయ్య, పులుగుజ్జ నర్సయ్య , గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, వేణు వర్మ,నవీన్,మురళి,గ్రామ పెద్దలు గుండగాని అంజయ్య,ఐత రాజు అంజయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ పేరుతో దగాచేస్తున్న త్రిబుల్ పార్టీలు

**బాధితులకు భూమికి భూమి, మార్కెట్ ధర చెల్లించాలి**

**త్రిబుల్ ఆర్ లో చిన్న రైతులే బలి అవుతున్నారు**

**ఓ ఆర్ ఆర్ నుంచి త్రిబుల్ ఆర్ దూరం కుదించారు**

**ఈనెల 27న కలెక్టరెట్ల ముందు ధర్నా నిర్వహిస్తాం**

**సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య విమర్శలు**






సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి) : త్రిబుల్ ఆర్ పేరుతో రైతులను త్రిబుల్ పార్టీలు దగా చేస్తున్నాయని సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్ వీరయ్య విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకరిని మించి ఒకరు రైతులను మోసం చేస్తూ అబద్ధాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉంటే ఒక మాట ప్రతిపక్షంలో ఉంటే మరో మాట మాట్లాడుతూ రైతులను మోసాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం త్రిబుల్ ఆర్ కు అనుమతులు ఇస్తూనే తమకేమీ తెలియనట్టుగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ లు బాధితులకు చెప్పడం వారి ద్వంద నీతికి నిదర్శనమని వీరయ్య విమర్శించారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక, సేరి గూడెం, ఎర్రగుంట గ్రామాలలో సిపిఎం నాయకుల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఐఎం బృందం బాధిత రైతులతో మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలోని సిపిఐ ఎం కార్యాలయంలో ఎస్ వీరయ్య విలేకరులతో మాట్లాడారు. చౌటుప్పల్ లోని దివిస్ కంపెనీ కోసం 40 కిలోమీటర్ల దూరంలో నిర్మించాల్సిన త్రిబుల్ ఆర్ రోడ్డును 28 కిలోమీటర్ల దూరానికి కుదించడం సరి అయింది కాదన్నారు. ఒక్క యాదాద్రి భువనగిరి జిల్లాలోని సుమారుగా 3 ఎకరాల భూములను త్రిబుల్ ఆర్ రోడ్డుకు రైతులు ఇవ్వాల్సి వస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగం రోడ్డుకు అనుమతి ఇచ్చిందని ఆరోపించారు. రైతులను మోసపుచ్చడంలో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి ఒకే విధంగా అనుసరిస్తున్నాయని ధ్వజమెత్తారు. అధికారంలో లేమనే ఉద్దేశంతోనే బాధితులను బిఆర్ఎస్, బిజెపి నేతలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందే పనిలో ఉన్నాయన్నారు. ఈ పార్టీల జిమ్మిక్కులను ప్రజలు నమ్మవద్దన్నారు. రైతులు తప్పనిసరి భూమిని కోల్పోవాల్సి వస్తే భూమికి భూమి ఇవ్వాలని మార్కెట్ ధరలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టూ నిర్మించ తలపెట్టిన త్రిబుల్ ఆర్ రోడ్డు లో భూములు కోల్పోతున్న వేలాది మంది రైతులతో ఈ నెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బాధిత రైతులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వీరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐఎం కార్యదర్శి ఎండి జహంగీర్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటూజు శ్రీనివాసాచారి, గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సీనియర్ నాయకుడు దొంతగాని పెద్దులు, బాధిత రైతులు, వివిధ పార్టీల నాయకులు తుమ్మల శ్రీనివాసరెడ్డి, పల్లె పుష్ప రెడ్డి, బద్దుల వెంకటయ్య, ఐతరాజు గాలయ్య, పిట్ట రాములు, శివశక్తి లాలయ్య, సుదర్శన చారి, కర్నాల భిక్షం, బోయిని మల్లేశం, గాజుల అంజయ్య, దొంతగోని అమరేందర్, చింతకాయల నరసింహ, బొడ్డుపల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానాలు పుణ్యకార్యాలు

**దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి: బండారు కవిత అమరేందర్ రెడ్డి**

కోదాడ టౌన్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి): దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవితా అమరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కవితా, అమరేందర్ రెడ్డి దంపతులు







దాతలుగా సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి దంపతులు స్వయంగా వడ్డించి ప్రారంభించారు. అన్నదానాలు పుణ్యకార్యమని , ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. సర్వేజనా ఫౌండేషన్ ద్వారా ఆధ్యాత్మిక సామాజిక విద్యాసంబంధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు దుర్గామాతకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు పూజా కార్యక్రమాల్లో రామినేని శ్రీనివాసరావు దంపతులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త బాణాల వసంత వెంకటరెడ్డి, నయా నగర్ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు 1పై హైకోర్టు తీర్పు చెంపపెట్టు : రామడుగు నవీన్

తుంగతుర్తి, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి): గ్రూప్ 1 పై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు ప్రభుత్వాన్ని బదనాం చేసే వారికి చెంపపెట్టు లాంటిదని టి పిసిసి సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి అన్నారు. గ్రూప్ 1 పై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిందనీ,తదుపరి విచారణ అక్టోబర్ 15 కు వాయిదా తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం నవీన్ చారి విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేద్దామనుకున్నా వాళ్లకి ఈ కోర్టు తీర్పు చెంపపెట్టు అని, గ్రూప్ 1 ర్యాంకర్ల పై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు నీచ రాజకీయాలు చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడారని దుయ్యబట్టారు.ర్యాంకర్ల తల్లిదండ్రుల కు ఒక భయాందోళన వాతావరణాన్ని సృష్టించారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క గ్రూప్ వన్ పోస్ట్ కూడా ఇవ్వలేదని, వారు చేయలేని పని ఈ ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేకే ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని చేసిన ప్రజా ప్రభుత్వానికి విద్యార్థుల, నిరుద్యోగుల, మరియు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆదరణ ఉందని అన్నారు. కోర్టు తీర్పుతో న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని ఆయన అన్నారు.



# మునగ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి

**18 ఏళ్లలోపు బాలికలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయాలి**

**సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష మీద అవగాహన కల్పించాలి**

**నల్గొండ డిఆర్డిఓ శేఖర్ రెడ్డి**

నాంపల్లి, సెప్టెంబర్,24(ప్రజా జ్యోతి): రైతులు మునగ తోటల సాగును పెంచాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తుంగపహాడ్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మల్లయ్య అనే రైతు సాగు చేస్తున్న నిమ్మ, మునగ తోటను పరిశీలించారు. అనంతరం సాగు వివరాలు, మార్కెటింగ్ గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. హైదరాబాదులో మార్కెటింగ్ సౌకర్యం ఉన్నందున ఎక్కువమంది రైతులకు మునగ సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని సూచించారు.గ్రామంలో పెంచుతున్న నర్సరీని విజిట్ చేసి నర్సరీ నిర్వహణ మీద కల్పించాలని తెలిపారు. 65 ఏళ్ల పైబడిన వారందరినీ సంఘంలో చేర్పించాలి, సదరం



సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. మహిళా సంఘ సభ్యులు, కార్యదర్శిలు, ఉపాధి హామీ సిబ్బందితో మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేసి వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష మీద అవగాహన సర్టిఫికెట్ లేని వారికి మీ సేవా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బజార్లను శుభ్రం చేశారు. గ్రామ సిబ్బందితో పాటు ప్రతి ఉపాధి హామీ కూలీలకు లేబర్ ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఝాన్సీ, ఏపీఓ గుంటక వెంకటేశం, ఏపిఎం శోభారాణి, ఈసీ లింగయ్య ,టిఏలు. భాస్కర్, నాగయ్య ,గోపాల్, పిఎస్ లు .స్రవంతి ,పెద్దలు అశోక్ ,సంతోష్ ,శ్రీను. ఫీల్డ్ అసిస్టెంట్ లు నగేష్, అంజయ్య ,రమేష్ సిసిలు. శ్రీరాములు, వెంకటయ్య వివోఏ,మమత ఉపాధి హామీ కూలీలు మహిళా సంఘ సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**

కోదాడ టౌన్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ అన్నపూర్ణ దేవి రూపంలో







దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం: ఎస్సై ఐలయ్య

నాగారం సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి: అన్నదానం మహాదానమని ఎస్సై ఐలయ్య అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన ఎనిమిదవ వార్షికోత్సవంను పురస్కరించుకొని దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నాతి వెంకన్న జయమ్మ నాతి శ్రీనివాస్ లావణ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకట్ రెడ్డి యలమకంటి సోమయ్య భయ్యం వెంకన్న కొలిపాక సాయి కుమార్ కమిటీ సభ్యులు శీల వీరమల్లు శీల లింగమల్లు శీల భద్రయ్య మాద స్వామి మాద సోమరాజు మున్నా మట్టగజం అంజయ్య రవీందర్ ఆకుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్మర్‌పల్లి మండలంలో అధికారుల సమావేశం



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 24, ( ప్రజా జ్యోతి).** కమ్మర్ పల్లి, మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఏఈ హౌసింగ్,ఎంపివో,ఏపీవో తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారుల నుంచి ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి,పిఎంఏవైజి సర్వే వివరాలు, ఫిట్టింగ్, పాయింటింగ్ పనులు,ఈజీఎస్ మెటీరియల్ పనుల అమలుపై సమగ్ర సమాచారం సేకరించారు.అలాగే ఉదయం 8 నుండి 9 గంటల వరకు శ్రమదానం ద్వారా గ్రామాల్లో శుభత కార్యక్రమలు నిర్వహించడం, స్వచ్ఛతాహి సేవ కొనసాగింపు, స్థానిక ఎన్నికల ఏర్పాట్లు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి (పిఆర్అండ్ ఆర్డీ) యాక్టివేషన్ వంటి అంశాలపై చర్చించారు. అధికారులు ప్రతి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసి,గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచనలు అందించారు.

# అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు



**రెంజల్ సెప్టెంబర్, 24 (ప్రజా జ్యోతి) :** రెంజల్ మండలం లో గల పలు గ్రామములలో నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకరణలు నిర్వహిస్తూ భక్తులందరికీ అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు. ఉత్సవాల భాగంగా బుధవారం అమ్మవారిని అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూలతో, పండ్లతో అలంకరించిన అమ్మవారు అద్భుతంగా కాంతులీని భక్తులను ఆకట్టుకున్నారు. ఉదయం నుంచి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా, మధ్యాహ్నం మహా నైవేద్యం సమర్పించారు. సాయంత్రం వేళ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్లోకాలు, స్తోత్రాలు జపిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక అర్చనలు, కొబ్బరికాయలు సమర్పించి క్షేమం కోరుకున్నారు. ఆలయ పరిసరాలు విద్యుత్ దీపాలతో కాంతులు విరజిల్లుతున్నాయి. పూలతో శోభాయమానంగా అలంకరించబడి పండగ వాతావరణాన్ని సృష్టించాయి. అధికారులు, సిబ్బంది ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించడంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

# చౌట్‌పల్లిలో మెగా వైద్య శిబిరం





**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలము చౌటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ వైద్య శిబిరాన్ని జిల్లా అధికారుల ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ప్రత్యేక వైద్యులు పాల్గొని చికిత్సను అందజేశరు. డాక్టర్ ఫాతిమా, డాక్టర్ కుసుమ, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ తిరుపతి డాక్టర్ స్వాతి కంటి వైద్య నిపుణులు డాక్టర్ చెవి వైద్య నిపుణులు డాక్టర్ ఆది చర్మ వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ డెంటల్ వైద్య నిపుణులు మొదలగు వైద్యులు పాల్గొని రోగులకు సేవలు అందించారు ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉపాధికారి డాక్టర్ రమేష్ పర్యవేక్షించారు ఈ శిబిరంలో స్థానిక వైద్యులు డాక్టర్ స్పందన ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ సూపర్వైజర్ స్వరూప ల్యాబ్ టెక్నీషియన్ రాంబాబు పవన్ ఫార్మసిస్ట్ ఫార్మసిస్ట్ అరుణ్ కుమార్ రిషి దివ్య దుర్గ కీర్తి జయ గీత శ్యామల రూప అరుణ సుజాత మమత అమృత శోభారాణి ప్రసన్న విజయ లక్ష్మి సంధ్య డీఈవో మధు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ం

# బస్తీ దవాఖాన ద్వారా నాణ్యమైన వైద్య సేవలందించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24. (ప్రజాజ్యోతి)** బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ తో కలిసి కామారెడ్డి పట్టణంలోని హరిజనవాడ బస్తీ దవాఖానను సందర్శించి బస్తీ దవాఖానాలో అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి వైద్యులు మరియు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బస్తి దావకానకు వచ్చినటువంటి రోగులను బస్తీ దావకానాలో అందుతున్నటువంటి సేవలను అడిగి తెలుసుకుని వారికి బస్తీ దవాఖాన యొక్క ప్రాధాన్యతను వివరించి ఎలాంటి వైద్యసేవలు అవసరమైన తక్షణమే బస్తీ దవాఖానను సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు. అలాగే అధిక వర్షాల వలన సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రితో పాటు ఆసుపత్రి పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బస్తీ దవఖానకు పక్కన నిర్మిస్తున్న బాలసదనం భవన నిర్మాణం పరిశీలించి నాణ్యతగా, వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యేలా పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాహసిల్దార్ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

### ఇస్రోజీవాడిలో 4 కుటుంబాలకు పరామర్శించి ఆర్థిక సాయం
## అందించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబంకు తెలంగాణ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన మచ్చ సాయిలు, మద్దని రాజయ్య గారి తల్లి బాలవ్వ, దుబ్బాక పెద్ద గంగయ్య, పాల్వంచ ఎక్స ఉప సర్పంచ్, అనారోగ్యంతో చనిపోగా ఆ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, పిడుగు సాయిబాబా, సలీం, మామిళ్ళ రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరు నవీన్ కుమార్, మధని శంకర్, చిన్న మల్లేష్, చెట్కూరి చిన్న సాయిలు, మచ్చ లింగం గంగరాజు చెట్కూరి నర్సింలు పర్శరములు. దుబ్బాక నడిపి రాజు, దుబ్బాక దత్తు షేక్ అజీజ్, కొప్పుల స్వామి, చేట్కూరి ప్రణీత్, చెట్కూరి జిమ్ మహిపాల్, కదరీ మహీపాల్ తదితరులు పాల్గొన్నారు.

### మోర్తాడ్‌లో సీసీ బెడ్‌ను
## ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**మోర్తాడ్ సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సీసీ బెడ్ నిర్మాణ పనులను బుధవారం మోర్తాడ్ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు ఎస్డిఎఫ్ అదనపు 8.5 లక్షల నిధుల ద్వారా సిసి బెడ్ పనులు చేపట్టామని అన్నారు ఈ నిధులను మంజూరు చేయించిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ మోర్తాడ్ గ్రామ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల అశోక్ మాజీ వీడిసి అధ్యక్షుడు జక్కం అశోక్ గౌనుగొప్పుల మోహన్ జైడి పెద్ద గంగారం దండు రఘు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్యాట్‌లో అన్నదానం





**మోర్తాడ్ సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు దుర్గాదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి కమిటీ సభ్యులు గ్రామ దేవాదాయ శాఖ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సత్యశోధక్ సమాజ్ ఆశయాల సాధనకు పాటుపడుదాము



**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 24 (ప్రజా జ్యోతి)** విద్యనే సమాజ వికాసానికి మూలమని విద్యతో విముక్తి–సమానత్వంతో సమాజ శక్తి అనే ధ్యేయంగా అందరికి విద్య అందించాలని, జాతి వివక్షతను ప్రశ్నిస్తూ సమానత్వం కోసం జీవితాంతం ప్రజలను చైతన్యం పరుస్తూ సమాజ హితమే లక్ష్యంగా స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ఆశయాల సాధనకు పాటుపడదామని, పూలే స్ఫూర్తితో వివక్షత లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు. సామాజిక విప్లవోద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యశోధక్ పాఠశాలలో మహాత్మా జ్యోతిరావ్ పూలే, సావిత్రి బాయి పూలే చిత్ర పటాలకు పూల మాలలనలంకరించి నివాళులు అర్పించినైనది. ఈ సందర్భంగా ఆర్. నర్సయ్య మాట్లాడుతూ.. మత, కుల, లింగ వివక్షత, ఆర్థిక అసమానతల పరిష్కారం విద్యతోనే సాధ్యమవుతుందని పూలే చూపించిన మార్గం నేటి సమాజాన్ని ఆలోచింపజేస్తోందని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తుకు మూల స్థంబాలైన యువత డిజిటల్ మాధ్యమాల ద్వారా విజ్ఞానాన్ని అందుకుంటున్నప్పటికీ, సామాజిక బాధ్యత పట్ల చైతన్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. సామాజిక న్యాయం, మహిళ సాధికారత, వికసిత భారత నిర్మాణం వంటి అంశాల్లో యువత క్రియాశీలంగా ఉండాల్సిన అవసరం ఉందని నర్సయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘాల పుస్తక నిర్వహణపై శిక్షణ





**సదాశివనగర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైతు వేదికలో వివో ఏలకు పుస్తక నిర్వాణపై శిక్షణ కార్యక్రమం సమాఖ్య అధ్యక్షురాలు బాలం బాయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం జి రామచందర్ గ్రామ సంఘంలో ఎలాంటి పుస్తకాలు నిర్వహించాలి సమావేశాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా తీర్మానం పుస్తకము, నగదు పుస్తకము, బ్యాంకు ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించాలని వివోఏ లకు సూచించారు. గ్రామ సంఘం రికార్డులను పగడ్బందీగా భద్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీఎం ప్రసాద్ మాట్లా డుతూ.. గ్రామస్థాయిలో బ్యాంకు నుండి / గ్రామ సంఘాల నుండి చిన్న సంఘాల నుండి తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని బ్యాంకు లింకేజీ నిర్దేశించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని వివోఏ లను కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు అంజాగౌడ్, ప్రతాప్ భూమయ్య, ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, రాజు, అకౌంటెంట్ రమేష్ గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు

# మహిళలను కోటేశ్వర్లుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

– బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా – నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి







**నిజామాబాదు రూరల్: సెప్టెంబర్, 24 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్,కాలూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి మంజూరు పత్రాలు అందజేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ డివిజన్ ఒకటి ఖానాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శంకుస్థాపన చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.బుధవారం ఖానాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని, మహిళల కోసం ఇందిరమ్మఇండ్లు, ఉచితం బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సోలార్ ప్లాంట్ లు,డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలను ఇస్తున్నామని, ఇందిరాస్ మహిళా శక్తి ద్వారా రుణాలు ఇచ్చి బస్సులు కొని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని అన్నారు. అలాగే సోలార్ ప్లాంట్ లను పెట్టుకుని విద్యుత్ ను ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలని, ప్రభుత్వమే మహిళలకు డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వంటి సంక్షేమ పథకాలు ఇస్తున్నారా అని ప్రజలు బిజెపి వారిని ఒకసారి ప్రశ్నించంచాలని ఎమ్మెల్యే అన్నారు.గత ప్రభుత్వం కేసీఆర్ కట్టిన కాలేశ్వరం మూడు సంవత్సరాలకే కూలిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులన్ని ఇప్పటివరకు ఎటువంటి సమస్య లేకుండా ఉన్నాయని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి అన్నారు. కెసిఆర్ కుటుంబంలో ఆస్తి గొడవలు జరుగుతున్నాయని, ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మద్దని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఖానాపూర్ గ్రామానికి 12 కోట్ల నిధులను కేటాయించి, రోడ్లు, అంగన్వాడి భవన్, మహిళా భవన్, వంటివి కట్టించామని అన్నారు. ప్రస్తుతం ఖానాపూర్ కాలూర్ గ్రామాలకు కలిపి 86 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంగోపాల్, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఖానాపూర్ డివిజన్ అధ్యక్షులు కోర్వ రాజేందర్, మాజీ కార్పొరేటర్ కోర్వ గంగాధర్, ఎ ఏం సి డైరెక్టర్లు బాగా రెడ్డి, రాజలింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, సీనియర్ నాయకులు బాగా రెడ్డి, అగ్గు భోజన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన బాలికల
## విద్యాభ్యాసానికి పెద్దపీట: పోచారం శ్రీనివాసరెడ్డి





**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** గిరిజన బాలికల విద్యా అభ్యాసానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులో నూతనంగా నిర్మించిన గిరిజన బాలికల ఇంటర్, డిగ్రీ వసతి గృహాన్ని ఆయన బుధవారం రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దూర ప్రాంతాల నుంచి చదువు కోసం బాన్సువాడకు వచ్చే గిరిజన బాలికలకు సరైన వసతి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ వసతి గృహ నిర్మాణంతో సమస్యలు తీరనున్నాయని తెలిపారు. అనంతరం బాన్సువాడ, నసురుల్లాబాద్ మండల బంజారా నాయకులు ఏర్పాటు చేసిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని జగదంబా మాత, సేవలాల్ మహరాజ్ చిత్రపటాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అధికారి సతీష్, బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దుర్గం శ్యామల, మాజీ ఎంపీపీ విటల్, బధ్యా నాయక్, మోహన్ నాయక్, బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అట్లూరి రమాదేవి దర్శించుకున్నారు. మహిళలు పెద్దఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మాజీ సర్పంచ్, కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు కమ్మ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాంబాబు, దేవళ్ళ రవి కుమార్, దేవళ్ళ శ్రీనివాస్, శ్రీకాంత్, భవాని మాత స్వాములు తదితరులు పాల్గొన్నా రు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

– పాల్గొన్న ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్ రాంరెడ్డి

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్24(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు..విద్యార్థులు, అధ్యాపకులు తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను మధ్యలో ఉంచి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు.ఈ బతుకమ్మసంబరాలలో ఏల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్ రాంరెడ్డి పాల్గొని కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు.అనంతరం కళాశాల అధ్యాపకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రాజశేఖర్ రెడ్డి,అధ్యాపకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమాం,లక్ష్మణ్ ఠాగూర్,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకులవే కక్షపూరిత రాజకీయాలు

– నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి





పెద్ద శంకరంపేట్ ప్రజాజ్యోతి బీఆర్ఎస్ నాయకులే కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ వారి ప్రభుత్వ హయాంలో ఏకపక్షంగా వ్యవహరించారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఆయన పెద్ద శంకరంపేట విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కళ్యాణ్ లక్ష్మి చెక్కుల మంజూరును తాను ఒక్కటి కూడా ఆపింది లేదని ఈ విషయం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందకుండా అడ్డుకున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని లబ్ధిదారులకు ఇప్పించేలా చర్యలు తీసుకున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల మంజూరులో ఎలాంటి పక్షపాతం లేకుండా కాంగ్రెస్ హయాంలోని అందరికీ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఈ విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని వారే సరైన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)

తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి





జహీరాబాద్, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలోని బుధవారం ఆదర్శనగర్ కాలనీ యన్.గిరిధర్ రెడ్డి నివాసంలో బుధవారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 19 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్(సీఎంఆర్ ఎఫ్) చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. (1)రాజు మైకెల్-47,500/- (2)ఎండీ సోహైల్ షా-25,000/- (3)అబ్దుల్ నబీ-27,000/-(4)కళ్యాణ్ ఉమాదేవి-60,000/ (5)రామా వతి -60,000/- (6)శోభ శ్రీనివాస్-29,500/-(7)ఎస్ మహేష్ కుమార్-60,000/- (8) దోమల రమేష్-60,000/- (9)పర్వీన్ బేగం-35,000/- (10)నోహాన్ రవీందర్- 50,000/- (11) బేగరి దశరథ్-50,000/- (12)బి.నవాబ్ మియా-24,000/- (13)ఎండీ షాబుద్దీన్-60,000/- (14)ఎదిగి దత్త గౌడ్-30,000/- (15)ఎస్ అశ్విని-30,500/- (16)ఎస్ అశ్విని-30,500/- (17)పవార్ రేణుకా బాయి-20,000/- (18)మంగలి సురేష్-60,000/- (19)తలారి భిక్షపతి -55,000/- మొత్తం = 1,053,500/- ఈ సందర్భంగా యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటు లోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహా కి, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కి, డా॥సిద్ధం. ఉజ్వల్ రెడ్డి కు చెక్కులు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగా రెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి,మాజీ వైస్ యం.పి.పి వి.రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్లాని,మైనార్టీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలాలోద్దీన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమయ్య, నర్సింహా రెడ్డి, ప్రతాప్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కిరణ్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, మల్లికార్జున్, నర్సింహులు, ఇమామ్ పటేల్,హన్మంత్ రెడ్డి, బర్కత్ మరియు కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధి దారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీతం విశ్వవిద్యాలయంలో
## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు





పటాన్ చెరు/ప్రజాజ్యోతి సెప్టెంబర్ 24 విద్యార్థులు తరగతి గదిలోనే కాకుండా, ఇతరత్రా రంగాల్లోనూ చురుకుగా పాల్గొని సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో రుద్రారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాంకేతికత, స్థిరత్వం, చర్చ, సామాజిక సేవ, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించారు ఈఈసీఈ విద్యార్థుల కోసం రోబోటిక్స్ 2.0 కార్యశాల నిర్వహించగా, జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) కొత్త సభ్యుల నియామకాన్ని ప్రారంభించింది. విశ్వవిద్యాలయం హరిత నిబద్ధతలో భాగంగా ట్రైవెణి విభాగం టాలెంట్ కేఫ్ వెనుక మొక్కలు నాటారు.మేధోపరమైన చర్చలను ప్రోత్సహించడానికి డిబేట్ సొసైటీ %నూటు%-7 పేరిట వ పోటీలను నిర్వహించారు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త వాలంటీర్లకు స్వాగతం పలికారు, విద్యార్థుల సృజనాత్మకత, కెరీర్ సంసిద్ధతను పెంపొందించేందుకు ట్రైనింగ్ %ఆ% ఫెసిలిటీ సెంటర్ (టీఎఫ్సీ) రూపొందించిన బియాండ్ సంబర్స్ లఘు చిత్రాన్ని ప్రదర్శన నిర్వహించారు బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మేజర్, మైనర్ సబ్జెక్టుల ఎంపికపై అవగాహన కల్పించారు.ఆవిష్కరణ, సేవ, వ్యక్తిగత వృద్ధి ద్వారా విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా తీర్చిదిద్దడమే గీతం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## నరేంద్ర మోడీ దేశానికి ఇచ్చిన వరం

- ప్రజాక్షేమం కోసమే జీఎస్టి తగ్గింపు
- అన్ని వర్గాల ప్రజలకు
నిత్యావసర వస్తువుల తక్కువ ధరకు
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- ప్రధాని పుట్టినరోజు సందర్భంగా
రామాయంపేటలో
ఎస్సీ కాలనీ మెగా ఉచిత వైద్య శిబిరం
- ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు





ప్రజాజ్యోతి రామాయంపేట సెప్టెంబర్ 24 దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా రామాయంపేట పట్టణంలో ఎస్సీ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి పేద ప్రజల ఆర్థిక స్వలంబన పెంచడానికి కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేయడం కాకుండా నిత్యవసర వస్తువులు ఎలక్ట్రానిక్ మధ్యతరగతిప్రజలు ఉపయోగించే అనేక వస్తువులను చౌకచేయడానికి 14% జీఎస్టీ ని ప్రధానమంత్రి ముందుకు వచ్చారన్నారు. ఇలాంటి ప్రధానమంత్రి భారతదేశానికి రావడం దేవుడిచ్చిన వరమని అన్నారు.ప్రజా సంక్షేమం పారదర్శక పాలన స్వల్పమైన పనుల విధానం ప్రజలతో మమేకమై ప్రధానమంత్రి ప్రపంచంలోనే సంస్కరణ నేతగా కొనసాగుతున్నాడు. ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పట్టణ బిజెపి అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి చిన్న వైన శ్రీనివాస్ రాగి రాములు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ వెలుముల సిద్ధ రాములు పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నే ప్రవీణ్ కుమార్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ చంద్రశేఖర్ పట్టణ ఉపాధ్యక్షులు టంకరి లింగం మర్కు వెంకటేశం ఎస్సీ మోర్చా అధ్యక్షులు నిమ్మల స్వామి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ ప్రశాంత్ గౌడ్ సీనియర్ నాయకులు వేముల రమేష్ నవత్ రాజు నాగరాజు కటిక కార్తిక్ అనిల్ కుమార్ నరేష్ యాదవ్ నాంపల్లి కన్నయ్య బండి సంతోష్ శ్రీకాంత్ శ్రీకాంత్ అశోక్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

– పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి – టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

దుబ్బాక సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి) ఉపాధ్యాయ, విద్యారంగ సమస్య లు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గాడి పల్లి తిరుపతిరెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున దుబ్బాక లో విలేకర్ల తో మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఉద్యోగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల కు రావాల్సిన 5 పెండింగ్ డీ ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.2023 జూలై నుండి రావాల్సిన పి ఆర్ సీ ను వెంటనే అమలు చేయాలని అన్నారు. 317 బాధిత ఉపాధ్యాయులకు 190 జీ వో ను సవరించాలని, స్థానికత మీద ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలన్నారు.నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి, ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీసు మార్గదర్శకాలను సవరించాలని, హైకోర్ట్ తీర్పు ను అనుసరించి 2003 డి.ఎస్. సి. ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను వర్తింపజేయాలన్నారు. వివిధ జిల్లాల్లో జరిగిన స్పైవల్ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివారించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని అన్నారు.స్కావెంజర్లకు 4 నెలల వేతనాలు మంజూరు చేయాలన్నారు. యంగ్ ఇండియా స్కూల్స్ కి అధిక బడ్జెట్ కేటాయించినట్లు అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు 15 శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు.

## నూతన జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దేవుజా

– స్వాగతం పలికిన పి రాములు నేత – జాగో తెలంగాణ వ్యవస్థాపకులు



జహీరాబాద్, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ ) నూతన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గా విచ్చేసిన అధికారి కి జాగో తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు పి.రాములు నేత వారి కార్యవర్గంతో వెళ్లి ఘనంగా స్వాగతం పలికారు తర్వాత కార్యక్రమంలో జహీరాబాద్ లో తిష్ట వేసిన కొన్ని సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించిన రెవిన్యూ డివిజన్ అధికారి త్వరలో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి దశలవారీగా సమస్య లను అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ మరియు శివ ప్రసాద్ మహమ్మద్ ఫసియోద్దీన్ అరవింద్ పేర్ల దశరథ్ పాల్గొని రెవిన్యూ డివిజనల్ అధికారికి శాల్వా పూలమాలతో సన్మానించారు.

## కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు

– అయ్యప్ప దేవాలయంలో భక్తులకు అన్నపూర్ణ దేవిగా దర్శనం



చేర్యాల సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి): చేర్యాల పట్టణకేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి నవరాత్రులలో భాగంగా మూడవ రోజు భక్తులకు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు.పూజలో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతభిషేకం నిర్వహించారు. అమ్మవారికి అలంకరణ కోసం మహిళలు గాజులను దండలుగా చేశారు.గాజుల అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన మహిళ భక్తులు పసుపు, కుంకుమ గాజులు సమర్పించి పూజించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం భక్తులు దంపతులతో పూజ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు శబరి గిరీశ సేవ సమితి సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శనం



నంగునూరు సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి దేవి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పాలమాకుల లో నెలకొల్పిన దేవి విగ్రహానికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి 20 రకాల నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే నంగునూరు, పాలమాకుల గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## తల్లితండ్రులులేని పిల్లలకు అఖిల రాజ్ ఫౌండేషన్ చేయూత

– పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తాం
– చిన్నారులను దత్తత తీసుకుంటున్న అఖిల్ రాజ్ ఫౌండేషన్



దుబ్బాక (ప్రతినిధి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డుకు చెందిన సంగోజి వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన భార్య పల్లవి సహితం ఆర్థిక క్రితం మరణించింది. వారి కుమారుడు విష్ణు, కూతురు తేజశ్రీని తల్లి తండ్రులు కోల్పోయి అనాథలుగా మారారు. సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకుట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ చిన్నారులను చేరదీయడానికి ముందుకొచ్చింది. బుధవారం బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులను ట్రస్టు సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పిల్లల బంధువులు ఒప్పుకుంటే పిల్లలను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చిందని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఆదుకోవడమే ధ్యేయంగా అఖిల రాజ్ ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు. అనాథలైన పిల్లలకు మానవత్వం ఉన్న వాళ్లు సహకారం అందించాలని కోరారు. బాధిత కుటుంబం సభ్యులు ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బిట్ల భాస్కర్, ఇసుప రవి, కంకణాల చంద్రం, ఏడవెణి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్





కొమురవెల్లి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి): గ్రామీణ ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలను తక్షణం విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (%ఆకాఆబె%) జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మదన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కార్మికుల పట్ల చవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.సుమారు నాలుగు నెలలుగా కూలీల వేతనాలు పెండింగ్‌లో ఉండడం వల్ల వారికి తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే వేతనాలు నిలిపివేస్తున్నారని ఆయన ఆరోపించారు.కార్మిక వ్యతిరేక నిర్ణయాలు మానుకొని వెంటనే వేతనాలు విడుదల చేయాలి. కనీసం బతుకమ్మ, దసరా పండుగలకు అయినా డబ్బులు అందలని కూలీలు ఎదురుచూస్తున్నారు. పండుగ రోజుల్లో డబ్బులు రాకుంటే వారు ఎలా జీవించగలరు, ఎలా సంబరాలు చేసుకోవాలి?" అని ఆయన ప్రశ్నించారు.వెంటనే వేతనాలు చెల్లించకపోతే మండల కార్యాలయం ముందు కూలీలను ఏకం చేసి ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉలంపల్లి సాయిలు, కమిటీ సభ్యులు కనుగుల రాజు, కూలీలు తాడూరి నర్సయ్య, ఒగ్గుల మల్లయ్య, కనుకుల కిష్టయ్య, తాడూరి బాలవ్వ, తాడూరి కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే




**దోమ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని కొండాయిపల్లి గ్రామంలో ఈనెల 28వ తేదీన నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పరిగి ఎమ్మెల్యే %ఇ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి బుధవారం నాడు హైదరాబాద్‌లోని తన నివాసంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ...వికారాబాద్ జిల్లా మరియు పరిగి నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.


## సీఎంఆర్ మెడికల్ కాలేజీకి మహిళ శరీర దానం

**– శరీర దానం విలువైనది – చామకూర గోపాల్ రెడ్డి**




**మేడ్చల్, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్ల కోయలోని సీఎంఆర్ మెడికల్ కళాశాలకు వృద్ధురాలి మృత దేహాన్ని కుటుంబ సభ్యులు బుధవారం అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లా కొయ్యలగూడెంకు చెందిన బిత్ర రత్నం(77) గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలో నివాసం ఉంటున్నారు. ఆమె బ్రతికి ఉండగా తన మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు దానం ఇవ్వాలని కుటుంబ సభ్యులకు వెల్లడించారు. ఆమె సమ్మతి మేరకు వారు రత్నంతో ప్రమాణ పత్రాన్ని రూపొందించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రత్నం సోమవారం మృతి చెందారు. రత్నం కోరిక మేరకు ఆమె కూతురు వరలక్ష్మి తన తల్లి మృతదేహాన్ని సిఎంఆర్ మెడికల్ కళాశాలకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అవయవ దానం తోపాటు మృత దేహం దానం కూడా ఎంతో విలువైనది అన్నారు. మృతి చెందిన తర్వాత సమాజానికి తాము ఉపయోగపడాలని అనుకోవడం గొప్ప ఆశయానికి నిదర్శనమని అన్నారు. సమాజం ఎదుర్కొంటున్న వివిధ రకాల రుగ్మతలకు మృతదేహాలపై నిర్వహించే పరీక్షల ద్వారా పరిష్కారాన్ని కనుగొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా వైద్య విద్యార్థులను ఉత్తమ వైద్యులుగా తీర్చి దిద్దేందుకు ఈ దానం ఉపయోగపడుతుందని ఆయన చెప్పుకొచ్చారు. ఇలాంటి దానాలు విరివిగా జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తల్లి మృతదేహాన్ని ఆమె కోరిక మేరకు కళాశాలకు దానం ఇవ్వడానికి ముందుకు వచ్చిన కూతురు వరలక్ష్మి, సంబంధికులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీ, సాయి చరణ్ కాలనీ లోని దుర్గామాత మండపాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ విజయ దశమి అందరికీ విజయాలు అందించాలని కోరుకుంటూ ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దుర్గామాత కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే కృష్ణ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** దుర్గా దేవి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దుర్గా దేవి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్టిఆర్ నగర్‌లోని జై మాత ది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావుతో కలసి శేర్లింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాటల్లో తప్ప చేతల్లో కనిపించని పరిగి నియోజకవర్గ అభివృద్ధి

**ముకుంద నాగేశ్వర్ టీజేఏసీ చైర్మన్ వికారాబాద్ జిల్లా**



**పరిగి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత కూడా పరిగి నియోజక వర్గానికి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఒక్క ఎకరాకు కూడా గోదావరి నది నుండి 2008లో శంకుస్థాపన చేసిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నీళ్లు అలాగే కృష్ణానది నుండి 2015లో శంకుస్థాపన చేసిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నీళ్లు రాలేదని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. 2018లో ప్రభుత్వం సుమారు 6 కోట్లు మంజూరు చేసినా ఇప్పటి వరకు అసంపూర్తిగా ఉన్న లక్నాపూర్ ప్రాజెక్ట్ సుందరీకరణ అలాగే పూడికతీత పనులు సకాలంలో పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఉన్న నీళ్లకు రెట్టింపు నీళ్లు ప్రాజెక్టులో ఉండేవని ముకుంద నాగేశ్వర్ మంగళవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పరిగి మున్సిపాలిటీలో పనులే ప్రారంభం కాని 2015లో మంజూరైన రైతు బజార్ తోపాటు అసంపూర్తిగా ఉన్న 2022లో మంజూరైన వెజ్ నాన్‌వెజ్ మోడల్ రైతు మార్కెట్ ఇంకెప్పుడు రైతులకు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ప్రశ్నించారు. పరిగిలో ప్రజల దశాబ్దాల పోరాట ఫలితంగా నాలుగేళ్ల క్రితం ఏర్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి, విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడానికి చర్యలే చేపట్టని ప్రభుత్వం నాణ్యమైన ఉత్తమ ఉన్నత విద్యను విద్యార్థులకు ఎలా అందిస్తుందని అన్నారు.

తెలంగాణలో పరిపాలనా సౌలభ్యం కొరకు ఎన్నో మార్పులు చేపట్టినా పరిగి నియోజకవర్గంలో నూతన పరిగి రెవెన్యూ డివిజన్, కంకల్ అలాగే దిర్సంపల్లి నూతన మండలాలు, బాబాపూర్ తోపాటు ఇతర అవసరం ఉన్న గ్రామ పంచాయితీల ఏర్పాటు ఇంకా జరగకుండా ఉంటే సుపరిపాలన ఎలా సాధ్యమవుతుందని అన్నారు. ఎనిమిది ఏళ్ల క్రితం ఏర్పడిన పరిగి నూతన మునిసిపాలిటీ ప్రజలపై పన్నుల భారానికే తప్ప పన్నుల భారం పెరిగినట్టుగా పట్టణ అభివృద్ధి సూచికలైన అంతర్గత రోడ్లు, అండర్ గ్రౌండ్ మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు, అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ, పార్కుల అభివృద్ధి, పట్టణ సుందరీ కరణ, నూతన మున్సిపల్ భవన నిర్మాణము మొదలగు మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమైందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నటువంటి పరిగి మున్సిపల్‌లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, దోమ మండలం సంజీవ్ నగర్ లోని సంజీవ స్వామి ఆలయం అభివృద్ధి అలాగే నియోజకవర్గమంతా ఉన్న ఆలయం భూముల పరిరక్షణకు ప్రభుత్వ చర్యలు శూన్యం అని తెలిపారు. విద్యాభివృద్ధిలో భాగంగా పరిగిలో ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, స్టడీ సర్కిల్ ఏర్పాటు కోసం ప్రజలు ఇంకెంతకాలం వేచి చూడాలని పాలకులను జవాబు కోరారు. రైతుల అభివృద్ధి కోసం ఇప్పటి వరకు ప్రతిపాదనలే లేని పరిగిలో కోల్డ్ స్టోరేజీ గోడౌన్ ఏర్పాటు ఎప్పటివరకు జరుగుతుందని తెలుపాలని అన్నారు. సుమారుగా ఒకే రకమైన పరిస్థితులు ఉన్నప్పటికీ హైదరాబాద్ వరంగల్ హైవే ఎప్పుడో పూర్తయింది కానీ హైదరాబాద్ పరిగి హైవే ఎప్పటికీ పూర్తవుతుందో ప్రభుత్వమే ప్రజలకు చెప్పాలని, స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తయినా ఇప్పటికీ పటిష్టమైన గుంతలు లేని మంచి శాశ్వత రోడ్లు లేని ఎన్నో గ్రామాలకు రోడ్లు వేయడానికి ఇంకా ఎంత కాలం పడుతుందని ముకుంద నాగేశ్వర్ ప్రశ్నించారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని అదేవిధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే నాయకులు కావున ప్రజలందరూ అభివృద్ధి కోసం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రభుత్వంతో పని చేయించుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతున్నామని తెలిపారు.

## యాలాలలో పెండింగ్‌లో ఉన్నా భూ సమస్యలు పరిష్కరించాలి



**సిపిఎం, కేవీపీస్ డిమాండ్**

**యాలాల్ సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని బుధవారం తాహసిల్దార్ వెంకటస్వామి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యు.బుగ్గప్ప,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ యాలాల మండలంలో వివిధ గ్రామాలలో గత రెండు నెలల నుండి ధరణి,భూభారతి పెండింగ్ లో భూ సమస్యలు గత 3 నెలల నుండి 350 ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఇప్పటివరకు భూ సమస్యల దృష్టి సారించకుండా యాలాల తాహసిల్దార్,డిప్యూటి తాహసిల్దార్ భూ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వాన్ని సూచించారు. యాలాల మండలంలో బ్యాక్లాగ్ మోటేషన్,బ్యాక్ లాక్ విరసత్, నేమ్ అఫ్ దా కరెక్షన్, కళ్యాణలక్ష్మి, ఫ్యామిలీ మెంబర్, నివాస ధృవీకరణ పత్రం వివిధ సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా భూ సమస్యలు పరిష్కరించడం లేదని వెంటనే పరిష్కరించేలా పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు యాలాల్ డిప్యూటీ తాహసిల్దార్ సమయపాలన పాటించుకున్న పర్వాలేదు,కానీ కింది స్థాయి ఉద్యోగులు ఏమాత్రం ఆలస్యమైన యాలాల తాహసిల్దారు. ఉద్యోగులకు ఆబ్సెంట్ వేయడం జరుగుతోంది.పేరుకు మాత్రమే తహసీల్దార్ వెంకటస్వామి డిప్యూటీ తాహసిల్దార్ కిరణ్ కుమార్ అనుకుంటేనే ఫైలు ముందుకు సాగుతుంది.యాలాల తాహసిల్దార్ కార్యాలయంలో తాహ సిల్దార్ సిబ్బందికి మధ్య సమన్వయం లేకపోవడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉంటున్నాయి.మండలంలోని వివిధ గ్రామాలలో గిర్దావార్ లు గ్రామానికి వెళ్లి పంచనామ చేసినప్పటికి డిప్యూటీ తాహసిల్దార్ మళ్లీ ఫైల్ తీసుకొని పంచనామ చేసుకోవడం జరుగుతుంది. ఈ రకంగా యాలాల మండలంలోని పెండింగ్‌లో ఉన్న భూ, సమస్యలుపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ యాలాల తాహసిల్దార్ కార్యాలయన్నీ పని విధానంపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ విచారణ జరిపాలని కోరారు ఈకార్యక్రమంలో ఎల్.రాములు, %ఐ%. శ్రీనివాస్,పల్లె శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఇండియా క్లైమేట్ పాలసీ & బిజినెస్ కాన్‌క్లేవ్ ప్రారంభం



(L-R) Dr Rambabu Paravastu, Co-Chair, FICCI Environment & Climate Change Committee & Chief Sustainability Officer, Greenko Group; Mr. Kohei Kiname, Sectional Head, Global Environment Bureau, JCM, Ministry of Environment Japan; & Mr. Meela Jayadev, Co Chairman, FICCI Telangana State Council & Director, Sudhakar PVC Products Pvt Ltd; at the 15th India Climate Policy & Business Conclave 2025; hosted by FICCI, in partnership with the Ministry of Environment, Forest and Climate Change (MoEFCC), Government of India; today at Hotel Vivanta by Taj.

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) తన సెంటర్ ఫర్ సస్టైనబిలిటీ లీడర్‌షిప్ ఆధ్వర్యంలో 15వ ఇండియా క్లైమేట్ పాలసీ అండ్ బిజినెస్ కాన్‌క్లేవ్ బేగంపేటలోని హోటల్ వివంతలో నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, జపాన్ పర్యావరణ మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ కాన్‌క్లేవ్‌లో క్లైమేట్ పాలసీ, కార్బన్ మార్కెట్ రంగంపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఫిక్కీ ఎన్విరాన్మెంట్ %ఇ% క్లైమేట్ చేంజ్ కమిటీ కో చైర్మన్, గ్రీన్కో గ్రూప్ చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు పరవస్తు మాట్లాడుతూ భారతదేశ వాతావరణ చర్యల్లో చారిత్రక నాయకత్వాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా క్యోటో ప్రోటోకాల్ క్లీన్ డెవలప్‌మెంట్ మెకానిజం (సీడీఎం)లో భారత్ ప్రాజెక్ట్ యాక్టివేషన్‌లో ముందుందన్నారు. క్యోటో ప్రోటోకాల్, పారిస్ ఒప్పందం మధ్య జపాన్ చేపట్టిన జాయింట్ క్రెడిట్ మెకానిజం ప్రాధాన్యతను ప్రశంసించారు.

ఇది ఆర్టికల్ 6ని ముందు గానే ఊహించిందన్నారు. దాని కోసం రూపకల్పన చేయబడిందన్నారు. జపాన్ నిరంతర కృషి ఫలితంగా ఇప్పుడు భారత్, దక్షిణ కొరియా, సింగపూర్, స్వీడన్ వంటి దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకునే దశకు చేరిందన్నారు. జాతీయ స్థాయిలో తీసుకున్న లక్ష్యాలు ప్రతిష్టాత్మకమైనవన్నారు. వీటిని స్వయంగా సాధించాల్సి ఉందన్నారు. ఆర్టికల్ 6 వంటి మెకానిజం అధిక వ్యయ ప్రాజెక్టుల ఆచరణలో ఉన్న అంతరాన్ని తగ్గించడంలోనూ, విదేశీ పెట్టుబడులు, సాంకేతికతను ఆకర్షించడంలోనూ కీలకమని చెప్పారు.ఈ సందర్భంగా జపాన్ పర్యావరణ మంత్రిత్వ శాఖ గ్లోబల్ ఎన్విరాన్‌మెంటల్ బ్యూరో జేసీఎం ప్రాజెక్టులు, ఇంటర్నేషనల్ మార్కెట్ మెకానిజం ప్రిన్సిపల్ మేనేజర్ కోహే కినామే మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు కొత్త వ్యాపారాలకు, పెట్టుబడులకు అవకాశం అందిస్తుంద న్నారు. జేసీఎం అనేది పారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 6 క్రింద కార్బన్ మార్కెట్ సాధనమన్నారు. ఇందులో జపాన్ భాగస్వామ్య దేశాలతో కలిసి డీకార్బనైజేషన్ ప్రాజెక్టులపై పని చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్టులు పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సామర్థ్యాభివృద్ధి వంటి అంశాలను కలిగి ఉంటాయన్నారు. వీటి ద్వారా లభించే క్రెడిట్లు ఆయా దేశాలు తమ జాతీయ స్థాయిలో లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఫిక్కీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ కో చైర్మన్ మీలా జయదేవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం తీసుకున్న అటవీకరణ, పునరుత్పాదక ఇంధనం, సస్టైనబుల్ వాటర్ మేనేజ్‌మెంట్ వంటి వినూత్న కార్యక్రమాలు ఎనలేనివన్నారు. ఈ కాన్‌క్లేవ్ వ్యాపార రంగంలోని ఆవిష్కరణలను విధాన పరమైన చట్టాలతో అనుసంధానం చేయడం ద్వారా సస్టైనబుల్ గ్రోత్ సాధించడంలో, భారతదేశాన్ని వాతావరణ నాయకుడిగా నిలిపే దిశలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అందరూ విస్తృతమైన ఆలోచనలు, ధైర్యమైన ఆవిష్కరణలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి స్థిరమైన, సహనశీల భవిష్యత్తును సమిష్టిగా నిర్మించుకుందామన్నారు. ఈ సమావేశంలో ఎంఓఈఎఫ్సీసీ మాజీ కార్యదర్శి అశోక్ లావాసా కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ముగింపు ప్రసంగం చేశారు. పారిస్ ఒప్పందం ఆర్టికల్ 6 అమలు భాగస్వామ్య కేంద్రం డైరెక్టర్ కజుహిసా కోకుట్సు, ఆర్టికల్ 6, కార్బన్ ప్రైసింగ్ స్పెషలిస్ట్, ఆర్సీసీ మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా, దక్షిణాసియా, యూఎన్ఎఫ్సీసీసీ ఉమామహేశ్వరన్ కృష్ణన్, మహీంద్రా గ్రూప్, ఆదిత్య బిర్లా గ్రూప్, డెలాయిట్, నేచర్ కన్జర్వేన్సీ ఇండియా, హిందాల్కో, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దిల్ కుష్ నగర్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసాం

**మహిళా మండలి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి**





**బాలానగర్, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** దిల్ కుష్ నగర్‌లో ప్రధాన రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఆ రోడ్డును బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎట్టకేలకు పూర్తి చేశామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దిల్‌కుష్ నగర్‌లో నూతనంగా నిర్మించిన మహిళా మండలి భవనాన్ని బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని, దశాబ్దలకాలంగా కలగానే మిగిలిపోయిన దిల్ కుష్ నగర్ వాసుల ప్రధానంగా మెయిన్ రోడ్డు నిర్మాణం, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజ్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలను పూర్తి చేసుకోగలిగామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా ముందుకు పడటం లేదని, ప్రజలు ఇప్పటికే కేసీఆర్ పరిపాలన గుర్తు చేసుకుంటూ తిరిగి మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు వారాలపాటు ఇంటెన్సిఫ్ తరగతులు

**– ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు**
**– పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి**




**తాండూరు, సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పొందడం కోసం ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్స్, హార్డ్వేర్ కోర్సులలో విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైన తెలిపిన కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు రెండు వారాల పాటు ఇంటెన్సిఫ్ తరగతులు ఒకేషనల్ టీచర్ సుష్మా క్రాంతి పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. ఇట్టి శిక్షణ తరగతులు ప్రతి ఏటా నిర్వహిస్తామని చెప్పారు.

## వికలాంగుల పెన్షన్ రూ 6వేలకు పెంచాలి

**– పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్**



**తాండూరు సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** ప్రభుత్వం అందజేస్తున్న వికలాంగుల ఆసరా పెన్షన్లను రూ 6 వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కోటబాస్పల్లి పంచాయతీ కార్యదర్శి శ్రావణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు నర్సింలు మాట్లాడు తూ ప్రభుత్వం ద్వారా వికలాంగు లకు పంపిణీ చేస్తున్న పెన్షన్‌ను రూ 6వేల రూపాయలుగా పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు అందజేస్తున్న పెన్షన్ డబ్బులు రూ 2000 నుండి రూ 4 వేలకు పెంచాలని వినతిపత్రంలో డిమాండ్ చేశామని చెప్పారు. అదేవిదంగా కండరాల బలహీ నతతో ఉన్న వారికి కూడ రూ 15వేలకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాండూరు మండల కార్యదర్శి కోడిగంటి అనిల్ మాది గ,ప్రధాన కార్యదర్శి అనిల్ మాదిగ, నాగేష్ మాదిగ, విజయ్ మాదిగ, సమ్మప్ప మాదిగ తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల ఆరోగ్యానికి భరోసా



**యాలాల్ సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** నిరుపేద ప్రజల ఆరోగ్యానికి భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి రాజేందర్ రెడ్డి అన్నారు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యాలాల్ గ్రామానికి చెందిన అచ్చుకుంట్ల మల్లమ్మ అనారోగ్యంతో ఆస్పత్రికి పాల్ కావడం వలన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 66 వేల రూపాయలను తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందించినట్లు తెలిపారు అదే విధంగా యాలాల మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు 93 వేల రూపాయలు సహాయని అందించడం జరిగిందని ఉన్నారు ఈ విధంగా నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వారు అనారోగ్యం పాలైన వారికి ఆర్థిక సాయం అందించడంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగోనె శీను ఎం రాజు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య నాయకులు బుర్నపురి నర్సింలు శంకరం లాలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్



**బషీరాబాద్ సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** సీఎంఆర్ చెక్కును బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్ వారి నివాసం నందు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్, మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్,మాజీ వార్డ్ మెంబర్ సిద్ధు, రాజన్న, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ రెడ్డిని కలిసిన రేడియల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు....

**– ఉన్న భూమి పోతే, మేము ఎలా బతకాలి**
**: రేడియల్ రింగ్ రోడ్డు బాధితులు**



**పరిగి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** రేడియల్ రింగ్ రోడ్డులో భూమి కోల్పోతున్న రైతులు రేడియల్ రింగ్ రోడ్డు మాకు వద్దు అని, అన్యాయంగా మా భూములు పోతున్నాయి అని, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. 8 గ్రామాల్లో 365 ఎకరాల భూమి కోల్పోతున్నామని బాధిత రైతులు తమకు న్యాయం జరిగేలా అధికారులతో మాట్లాడి మా భూములు ప్రభుత్వం ఆక్రమించుకోకుండా చూడాలని కోరారు.

## ఆంజనేయ దేవాలయం నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)
జగిత్యాల పట్టణ శ్రీ శ్రీనివాస భవాని శంకర ఆంజనేయ దేవాలయం (టవర్ మార్కెట్) ఆలయ నూతన రెనోవేషన్ కమిటీ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే



క్వార్టర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చన్ని అందజేయగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. శ్రీ కోదండ రామాలయం ధరూర్ క్యాంప్ ఆలయ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చన్ని అందజేసి శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ లు వోద్ది శ్రీలత రామ్మోహన్ రావు, బొడ్ల జగదీష్,జుంబర్తి రాజ్ కుమార్,ఆరుముళ్ళ పవన్ ,ఆలయ కమిటీ సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

రాయికల్ టౌన్, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి )
రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర బ్యాంకు లింకేజీ ద్వారా ఋణ సౌకర్యం కల్పించి వారిచే నిర్వహించే శ్రీ సిద్ధి వినాయక



మహిళ సంఘం క్యాంటిన్ ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్,మెప్మ %ూూా% శ్రీనివాస్ గౌడ్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్,%ణవీజ% సునీత,%ువీజ% శరణ్య,
రాయికల్ పట్టణ,మండల నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 24, ప్రజాజ్యోతి
జగిత్యాల మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని



ప్రారంభించి అనంతరం క్యాన్సర్, స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం పరీక్షల సరళిని పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డిఎంహెచ్వో ప్రమోద్,డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్, హెచ్ డిసి సభ్యులు టివి సూర్యం,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,కొత్త ప్రతాప్,రాజు, ఆర్ఎంఓ సుమన్,గీతిక,మాజీ కౌన్సిలర్ లు కుసరి అనిల్,ముస్కు నారాయణ రెడ్డి, దుమాల రాజ్ కుమార్ వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సైనిక్ విద్యార్థి ఎంపిక

చొప్పదండి, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాల లో 12వ గ్రేడ్ విద్యార్థి అక్షయ్ తెలంగాణ రాష్ట్ర ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫుట్ బాల్ ఛాంపియన్షిప్-2025 పోటీలకు ఎంపికయ్యాడు. జనగామ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో సెప్టెంబర్ 25 నుండి 27 వరకు 69వ ఎస్ జి ఎఫ్ క్రీడలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి అక్షయ్ ని, పి ఈ టీ సుమన్ ను ప్రిన్సిపాల్ జి. కాళహస్తి అభినందించారు.



## ఆధ్యాత్మిక కుటుంబం వారి ఆధ్వర్యంలో గరుకు స్థంభం ప్రతిష్టాపన

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి
జగిత్యాల పట్టణంలోని స్థానిక వాణినగర్ లోని ధర్మశాల గుడి ప్రక్కన బుధవారం రోజున గరుకు స్తంభం ప్రతిష్టాపన చేశారు.
ఈ గరుకు స్థంభం యొక్క విశిష్టత ఏమిటంటే:-
మనిషికి దురద పుడితే ఏం చేస్తారు చేతితో గోకుతారు. వీపు భాగం లో ఐతే పుల్ల తోనో మరేదైనా వస్తువునో ఉపయోగిస్తారు. దీని కోసం ప్రత్యేకంగా వెదురుతో చేసిన వస్తువులు సైతం మార్కెట్ లో అందుబాటులో వున్నాయి. మరి ఇదే కష్టం ఒక నోరులేని జీవికి వస్తే అది యెంత వేదనకు గురి అవుతుంది.
సాధ్యమైనంత వరకు తనకు తాను శరీరానికి కలిగిన అసౌకర్యాన్ని తొలిగించుకునే ప్రయత్నం చేస్తుంది. అయితే ఆవుకి ఉండే గంగ డోలుకి దురద కలిగితే.. తీర్చుకునేందుకు గరుకు స్థంభాలను ఏర్పాటు చేశారు.
ఆవు, గేదె వంటి జంతువులకు దురద వస్తే..తోకతో విసురువుకోవటం, చెట్లకు, గోడలకు బలంగా రుద్దుకోవటం చేస్తాయట.



ఇలాంటి సమయంలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయట. ముఖ్యంగా గోవులకు మెడ క్రింది భాగంలో గంగడోలు ఉంటుంది.అది సున్నితంగా ఉండే శరీరభాగం. గంగ డోలు దగ్గర ఇబ్బంది కలిగినపుడు ఆవులు రోడ్లపై వెళుతూ ఎలక్ట్రికల్ స్తంభాలకు, బైక్ హ్యాండిల్ కు రాసుకుంటాయి. అపుడు కొన్ని ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. దీంతో గోవుల ఇబ్బందులను గమనించిన జగిత్యాల పట్టణం వాణి నగర్ లోని ఆధ్యాత్మిక కుటుంబ సభ్యులు గోవుల అవస్థలు తీర్చడానికి గరుకు స్తంభాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు.
గోవు హిందూ సంస్కృతిలో ఎంతో పవిత్రమైనదిగాను, దైవస్వరూపంగా పరిగణించబడుతుంది. గోవు నుంచి లభించే పాలు, పెరుగు, వెన్న వంటి పదార్థాలు ఆరోగ్యకరమైనవిగా, పోషకమైనవిగా పరిగణిస్తారు. అలాగే, గోవు పేడ, మూత్రం కూడా వ్యవసాయంలో ఎరువుగా, క్రిమిసంహారకంగా ఉపయోగపడతాయి. గోవును పూజించడం వలన సకల సంపదలు,ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భారతీయుల నమ్మకం. గోమాత పాదాల వద్ద సకల దేవతలు, ఉంటారని హిందువుల నమ్మకం. అలాంటి గోవుల సంరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ముందుకు వస్తున్నాయి. గోవులను సంరక్షించడం తో పాటు వాటికి కావలసిన ఆహారం నీరు అందిస్తున్నారు. దీని తోపాటు వాటి అవసరాలకోసం గరుకు స్థంభాలను ఏర్పాటు చేయడం పట్ల గో ప్రేమికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

### దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతంగా జరిగే విధంగా భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలి

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఈరోజు ఆకస్మికంగా జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు కేసు డైరీలను రిజిష్టర్ లను పరిశీలించి రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్ క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో జరగాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని అన్నారు.



చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఞ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలు దసరా వేడుకలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు. ఎస్పీ వెంట సీ.ఐ కరుణాకర్ ఎస్.ఐ లు కుమారస్వామి, మల్లేష్, రవి కిరణ్ ,సుప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ పై దాడి శోచనీయం..

### మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్

జమ్మికుంట, సెప్టెంబర్24 (ప్రజాజ్యోతి )
మహబూబ్ నగర్ మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డిపై మాజీ ప్రజా ప్రతినిధి బూతులు తిడుతూ దాడి చేయడం శోచనీయమని, అటువంటి వ్యక్తులపై కటిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ పక్షాన, కమీషనర్ అసోసేషన్ పక్షాన తీవ్రంగా ఖండిచారు. బుధవారం దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే ఒక అధికారిపై బూతులతో దాడి చేయడం సరైన పద్ధతి కాదని, అధికారితో ఎలా ప్రవర్తించాలో తెలియని వ్యక్తులపై తక్షణమే ప్రభుత్వం, ఉన్నతాదికారులు స్పందించి మున్సిపల్ అధికారులపై, సిబ్బందిపై దాడులు పునరావృతం కాకుండా చూడాలని, మహబూబ్ నగర్ కమీషనర్ పై దాడి చేసిన వ్యక్తిపై నాన్ బెలబుల్ కింద అరెస్టు చేయాలని అయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. పగలు అనక, రేయి అనక ప్రజల కోసం, పట్టణ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసే డిపార్ట్మెంట్ మున్సిపల్ మాత్రమేనని, ఇలాంటి దాడి చేసిన వ్యక్తిపై భవిషత్తులో మునిసిపల్ పక్షాన సంఘీభావం తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై కటిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ డిమాండ్



ఎన్నికల్లో పోటి చేయకుండా కటిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఈ పోరాటం ఆగదని, ఈ పోరాటాన్ని ఉదృతం చేస్తామని, మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి వెంట జమ్మికుంట మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నామని, ఆయనకు జమ్మికుంట చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ.ఈ వికాస్, జె ఏ ఓ రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, వార్డు ఆఫీసుర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

సుల్తానాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిటకు తేవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సుల్తానాబాద్ పట్టణం మండలానికి చెందిన 96 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. రూ.96 లక్షల 11 వేల 136 ల విలువగల చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, మానేరు నుండి ఇసుక పంపిణీ సులభతరం, లారీలో ఇసుక తరలింపు నిలిపివేసి భూగర్భ జలాల పెంపుకు రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,



తహసిల్దార్ రాకేష్ , మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,వేగోళం అబ్బయ్య గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్,బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంట అశోక్ సత్యనారాయణ దశదినకర్మ కుహాజరైన వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)
అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి సోదరుడు ఘంటా అశోక్ సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా, బుధవారం



సీతారాంపూర్ లోని కేఆర్ గార్డెన్స్ లో జరిగిన ఆయన దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంట చక్రపాణి, సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఘంటా అశోక్ సత్య నారాయణ చిత్రపటం వద్ద రాజేందర్ రావు నివాళులర్పిం చారు.

## భక్తాంజనేయ స్వామి,దేవాలయ నిర్మాణానికి, శివుని విగ్రహానికి విరాళం అందజేసిన

### మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్.

సుల్తానాబాద్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):
మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, బుధవారం నిర్మాణ పనులను సందర్శించి 11 వేల 116 రూపాయల విరాళాన్ని అందజేశారు. అంతేకాకుండా గర్రెపల్లి గ్రామంలో శివుని విగ్రహ నిర్మాణ పనులను సందర్శించి తన వంతు సహకారంగా పడాల అజయ్ గౌడ్ 20వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ



సందర్భంగా పడాల అజయ్ గౌడ్ మాట్లాడుతూ దుబ్బ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి మొత్తం గ్రానైట్ పనుల కోసం ఖర్చు అయ్యే లక్ష రూపాయలు శ్రీరామ ఎంటర్ప్రైజెస్ సహకారంతో నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. పలు కార్యక్రమాలలో పార్టీలకు అతీతంగా పలువురు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డివైడర్ సెంటర్ లైటింగ్ సిస్టం

### దినదినంగా సుల్తానాబాద్ మున్సిపల్ అభివృద్ధికి శ్రీకారం మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):
కోటి 50 లక్షల రూపాయలతో ముస్తాబవుతున్న పూ సాల రోడ్డు డివైడర్ సెంట్రల్ లైటింగ్ పనులు దాదాపు పూర్తి కావడంతో, రెండు మూడు రోజులలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండి ముస్తాబవుతుంది. బుధవారం మున్సిపల్ సిబ్బంది పరిసర ప్రాంతాలను పరిశు



భ్రం చేశారు. మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని పూసాల రోడ్డు కోటి 50 లక్షల రూపాయలతో డివైడర్ తో పాటు సెంట్రల్ లైట్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి త్వరలో ప్రారంభోత్సవం చేయనున్నట్లు కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపారు. కాగా కోటి 50 లక్షల రూపాయలతో అత్యాధునికంగా డివైడర్ నిర్మాణం చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో సుల్తానాబాద్ సుందరంగా మారనుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజకుమార్ తో పాటు సూపర్వైజర్ న్యాతరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలి మృతి

సత్తుపల్లి సెప్టెంబర్24(ప్రజా జ్యోతి)



మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన చింతల సీతారవమ్మ (108) మంగళవారం రాత్రి మృతి చెందారు.కొంత కాలం నుండి అనారోగ్యం తో బాద పడుతు మృతి చెందగా, పలువురు గ్రామ నాయకులు,పెద్దలు ఆమె మృత దేహన్ని సందర్శించిన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# సీఎం చిత్రపటానికి పూలాభిషేకం చేసిన ఎమ్మెల్యే రాగమయి

## లాభాల వాటా పై మంత్రులకు పాలాభిషేకం చేసిన,సింగరేణి అధికారులు కార్మికులు.

సత్తుపల్లి సెప్టెంబర్24(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని కిష్టారం ఓసి లో సింగరేణి,కాంటాక్ట్ కార్మికులతో కలిసి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి



విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, చిత్రపటాలకి పూలాభిషేకం చేశారు .కార్మికులకు లాభాలు ప్రకటించి దసరా పండుగ సందర్భంగా కార్మికులంతా పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి లాభాల బాటలో నడిపిస్తున్న అధికారులకు కార్మికులకు కాంట్రాక్టు కార్మికులకు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అభివృద్ధి అనేది చిరస్థాయిగా నిలిచి ఉంటుందని,మంత్రులు రాష్ట్ర పరిపాలన ప్రజా పరిపాలనగా సాగిస్తున్నారని, ఈ టైం లోనే ప్రతి ఒక్కరు అభివృద్ధి చెంది ఉన్నత స్థితిలో నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాల సింగరేణి పిఓ నరసింహారావు, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# పూలనే దైవంగా పూజించే పండుగ బతుకమ్మ ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి సెప్టెంబర్24(ప్రజా జ్యోతి)

సంస్కృతికి, సంప్రదాయాలకు నిలయమైన బతుకమ్మ పండుగ విశిష్టత అంతా,ఇంతా కాదని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలు జిల్లా పరిషత్ మహిళ పాఠశాలలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆటలు ఆడి, బతుకమ్మను ఎత్తుకొని, అధికారులు,విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలనే దైవంగా పూజించే విశిష్టమైన బతుకమ్మ పండుగ అని, ప్రతి కుటుంబంలో,ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించి,అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని అన్నారు. భావితరాలకు ఇలాంటి సంస్కృతులు అలవాటు చేయాలని తెలియజేశారు. అనంతరం ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ నరసింహ,ఎఫ్ డి ఓ మంజుల సిడిపిఓ మెహర్ ఉన్నీసా బేగం, కళాశాల ప్రిన్సిపల్,ప్రజా ప్రతినిధులు అధికారులతో పాటు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు,, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, గఫార్,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

# దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

జూలూరుపాడు, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి )

జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన దుద్దుకూరి గోపయ్య దశ దిన కర్మ కార్యక్రమాన్నికి హాజరై, వారి చిత్రపట్టానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వైరా నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, పోతురాజు రామారావు, పోతురాజు కృష్ణ, ఇల్లంగి తిరుపతి, బుడిపూడి ప్రతాప్, మోదుగు నరసింహారావు, మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారులి



# క్రిస్టియన్ సమాజం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాము.

సత్తుపల్లి సెప్టెంబర్24(ప్రజా జ్యోతి)

యన్ టి ఆర్ క్రీస్తు సంఘ ప్రార్థనా మందిరములో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నియోజకవర్గ సమావేశం యన్ సి సి జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షులు అలవాల కరుణాకర్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ప్రసంగించారు. మేము మాట ఇచ్చినట్లు 5 మండలాలలో క్రిస్టియన్ భవనాలు నిర్మాణానికి కట్టుబడి ఉన్నామన్నారు. సత్తుపల్లి లో త్వరలో 2 కోట్ల రూపాయలు తో ప్రారంభం అవుతుంది అని అన్నారు. పాస్టర్స్ అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఎన్నికల్లో మాకు అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు మీ ప్రార్థనలు మాకు అవసరం అన్నారు. ముఖ్య ప్రసంగీ కులుగా వచ్చిన రేవ్, సామ్యూల్ జాషువా గడ్డం ఆయనను అభినందించారు. మన నియోజకవర్గంలో ఉచితంగా బోర్లు వేయించటం, కుట్టు మిషన్లు పంచటం, ప్రార్థనా మందిరాలు కట్టించడం, పోస్టర్స్ కి ఆర్థిక సహాయం




చేయటం చేస్తున్నారు, అందుకు గెద్దం కు వందనాలు అన్నారు. ముఖ్య ప్రసంగీకులు గా వచ్చిన హోప్ మినిస్ట్రీస్ డైరెక్టర్, రేవ్, శ్యామ్యూల్ జాషువా ప్రసంగిస్తూ సహోదరులు ఐక్యంగా ఉంటేనే దేవునికి మహిమ, మనకి పరలోకం ఉంటుంది అని బోధించారు. ఈ సమావేశములో హోప్ జోసెఫ్ పింగళి సామెలు, ఆకుల శ్యామ్ సన్ , పి. రవి కిరణ్, యన్.యాకూబ్, ఐ. ప్రకాశ్రాజ్, బి. వరప్రసాద్, 5 మండలాల అధ్యక్షులు రాబర్ట్ నోబెల్, సుధాకర్, వరప్రసాద్ , పనుబల్లి, సి.ఎస్.ఐ సేవకులు క్లెమెంట్ దేవసహాయం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం. వేణు పాల్, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు జొన్నలగడ్డ రాజు, యేసు పాదం వసంతకుమార్, యన్ టి ఆర్ నగర్ సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలోని పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

- **డా. బి. కళావతి బాయి**
- **తప్పలగూడెం బస్తీ దవాఖాన ఆకస్మిక పర్యవేక్షణ**
- **.ఓల్డ్ మునిసిపాలిటీ ఆమ్ ఏ.ఏ.ఎం.సెంటర్ సందర్శన.మెడికల్ కాలేజీ, ఖమ్మం**
- **హెపటైటిస్-బి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు.**
- **ప్రజలకు నాన్యమైన వైద్యసేవలు ఆలస్యం లేకుండా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము.**

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

బుధవారం ఉదయం పది గంటలనుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి నగరంలోని పలు ఆరోగ్య కేంద్రాలను సంధర్శించారు.యు.పి.హెచ్.సీ. ముస్తఫానగర్ పరిధి లోని తప్పలగూడెం బస్తీ దవఖానను ఆకస్మికంగా సంధర్శించి వైద్య సేవల కోసం బస్తీ దవఖానకు వచ్చిన పేషంట్లతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితులు, అక్కడ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓ.పీ. రికార్డులు, ల్యాబ్, ఫార్మసీ మరియు ఇతర రిజిస్టర్లను, ఆరోగ్య కేంద్రం సేవలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. డ్యూటి సమయంలో పేషంట్లతోని మంచిగా ప్రవర్తించాలని, సెల్ ఫోన్ వాడకం తగ్గించి పేషంట్లతో నేరుగా మాట్లాడి వారికి సేవలు అందించాలని,నిర్లక్ష్యంగా ఉండవద్దని, సీజనల్ వ్యాధుల పట్ల ముఖ్యంగా డెంగీ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఓల్డ్ మునిసిపాలిటి





ఆమ్ ఏ.ఏ.ఎం.సెంటర్ ను సందర్శిచారు. అక్కడ చేస్తున్న కార్యకలాపాలను సమీక్షించారు. సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు అందిస్తున్న సేవలను గమనించారు.నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని, ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని, మన సేవల్ని నమ్ముకొని వస్తున్న పేషంట్లను జాగ్రత్తగా రిసీవ్ చేసుకొని చిరునవ్వుతో పలకరించాలని,సీనియర్ సిటిజెన్లకు, గర్భిణీ స్త్రీలకు సరైన వసతులు కల్పించాలని కోరారు.ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీని సందర్శించి హెపటైటిస్ – బి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెడికల్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులకు, ఆఫీస్ సిబ్బందికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ ఆదేశాల మేరకు హెల్త్ కేర్ ప్రొవైడర్లకు హెపటైటిస్ – బి ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా టీకాలు వేయడం జరిగినది. హెపటైటిస్-బి అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే ప్రమాదకరమైన వైరల్ వ్యాధి. రక్తం మరియు శరీర ద్రవాలతో ప్రత్యేక్ష సంబంధం కారణంగా హెల్త్ కేర్ వర్కర్స్ ఈ వ్యాధికి ఎక్కువగా ప్రమాదానికి లోనవుతారని తెలిపారు. ఈ వ్యాధి నుండి రక్షణ పొందడానికి టీకా అత్యంత సురక్షితమైన, ప్రభావవంతమైన మార్గమని తెలియజేశారు. కాలేజీ సిబ్బందికి స్వయంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. కళావతి బాయి హెపటైటిస్-బి టీకాలను వేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. శంకర్, అదనపు డీ.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ప్రజలకు నాన్యమైన వైద్యసేవలు ఆలస్యం లేకుండా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము.ప్రజలను ఆరోగ్యవంతులు చేయడమే మా లక్ష్యం.ప్రజల భాగస్వామ్యంతో ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం మని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు.

# వైరా నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం ఎమ్మెల్యే రాందాస్ నాయక్

- **8 కోట్ల విలువైన అభివృద్ధి పనులు.**
- **ఐదు కోట్లతో మూడు కిలోమీటర్ల రోడ్డు వెడల్పు.**
- **గ్రామ పంచాయతీ పక్క భవనాలు**
- **సీసీ రోడ్లు ప్రారంభోత్సవం.**

జూలూరుపాడు,సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)

జూలూరుపాడు మండల వ్యాప్తంగా గురువారం 8 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ శ్రీకారం చుట్టారు మండల పరిధిలోని జూలూరుపాడు నుండి పాపకొల్లు మధ్యగల మూడు కిలోమీటర్ల రోడ్డును వెడల్పు చేయటంలో భాగంగా ఐదు కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం సూరారం, కొత్తూరు, గుండ్లరేవు గ్రామాల్లో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ పనుల్లో భాగంగా 60 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన పంచాయతీ పక్క భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు వీటితోపాటు రామచంద్రపురం,వినోహ నగర్ గ్రామాలలో సిసి రోడ్లను సైతం ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతేకాక 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా చెక్కులను పంపిణీ చేశారు. డి. ఎం. ఎఫ్. టి నిధులతో సుమారు ఐదు కోట్లతో రోడ్డు వెడల్పును రెండు నెలల్లో పూర్తి చేస్తామని హామీ



ఇచ్చారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో ఆరు గ్యారెంటీ పథకాలను అమలుపరుస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల్లో ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వని గత ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వాన్ని అప్పుల్లోకి తీసుకువెళ్లిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్థిక పరిస్థితి ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు తో పాటు రేషన్ కార్డులను సైతం ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఉచిత బస్సు,గృహ లక్ష్మి ,గృహజ్యోతి పథకాలను ప్రభుత్వం అమలుపరుస్తుందని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఆయన ఈ సందర్భంగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గాప్రసాదరావు, లేళ్ల.వెంకటరెడ్డి,మాలోత్ మంగీలాల్ నాయక్, రాంశెట్టి. రాంబాబు,లచ్చు నాయక్,మాజీ సర్పంచులు శాంతి . రాందాస్ అమృనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సివిల్ వర్కులను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ

పినపాక, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):

పినపాక మండలంలో వివిధ పాఠశాలలలో జరుగుతున్న సివిల్ వర్క్ ను అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ ) సౌరబ్ శర్మ ఆకస్మికంగా పరిశీలించారు. బుధవారం ఆయన ఈ సందర్శనలో భాగంగా నూతన భవిత నిర్మాణాలు, దివ్యాంగుల నూతన మరుగుదొడ్లు నిర్మాణం, భవిత కేంద్రాల మరమ్మత్తులు, కేజీబీవీ లలో మరమ్మత్తులు, పి ఎం ఎస్హెచ్ఆర్ఐ ల్యాబ్ నిర్మాణం వంటి పనులను పరిశీలించారు.పనులు నాణ్యంగా ఉండాలని, ఎస్టిమేషన్ కు, డిజైన్ కు అనుగుణంగా నిర్మాణాలు ఉండాలని ఇంజనీర్ లకు సూచించారు.ఈ సందర్శనలో జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, డిఈ నాగేశ్వర చారి, ఏ ఈ సత్య శ్రీనివాస్, మండల విద్యాధికారులు, వీరాస్వామి, నాగయ్య, ఐఈఆర్పి లు జాన్సీ, నాగశ్రీ, అంబికా, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ యువ నాయకుడు మృతి

## మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మంగళవారం రాత్రి రుద్రంపూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చంద్రుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు మహమ్మద్ సాజీద్ హుస్సేన్ (సజ్జు ) 28 మృతి



చెందాడు. మృతుడికి భార్య ఏడు నెలల బాబు ఉన్నాడు. యువ నాయకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం ఉదయం ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోత్ బోజ్యానాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, మండల నాయకులు సారేపల్లి శేఖర్, యువజన మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, కీసర కిరణ్ రెడ్డి, సంకా శంకర్, పుల్లయ్య, బుంగ శ్రీను, ఉపాధ్యాయుడు ఇస్లావత్ వీరన్న, రామారావు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు

# జిఎస్టి తగ్గింపు ప్రజలకు దసరా కానుక

## బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలకు దసరా కానుకగా తగ్గించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం భద్రాచలంలోని బిజెపి రాష్ట్ర కౌన్సిల్




మెంబర్ కుంజాధర్మ స్వగృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలగజేస్తుందన్నారు. స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా 80 శాతం వస్తువులపై పన్నులు తగ్గించడం చారిత్రకమని పేర్కొన్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం ఐదు పన్ను స్లాబులను రద్దు చేసి మూడు అంచెల విధానాన్ని అమలు చేస్తోందని, నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం, విలాసవంతమైన వస్తువులకు 40 శాతం పన్ను విధిస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ టీ. పాపయ్య బీజేపీలో చేరగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారికి ఆపన్నహస్తం

## మానవత్వం చాటిన రంజిత్ నాయక్

భద్రాచలం (టౌన్), సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి:

స్థానిక సుభాష్‌నగర్ కాలనీలో నివసిస్తున్న 13 ఏళ్ల దివ్యాంగురాలు చిట్టి కుటుంబ పరిస్థితుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. తల్లి అనారోగ్యంతో మంచానికే పరిమితమవ్వగా, అమ్మమ్మ అలిమా సంరక్షణలో ఆ చిన్నారి



జీవనం సాగిస్తోంది. జీవనోపాధి సమస్యలతో సతమతమవుతున్న ఈ కుటుంబం పరిస్థితిని అమ్మమ్మ అలిమా చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ కు తెలియజేయగా, ఆయన మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి బుధవారం ఆమె కుటుంబానికి అండగా నిలుస్తూ 25 కిలోల బియ్యాన్ని మదర్ థెరిస్సా వ్యయస్థాపక అధ్యక్షులు కొప్పుల మురళి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు భూక్యా మాన్ సింగ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్ చేతుల మీదుగా చిన్నారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, తమకు తోచినంత సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

మొదటిపేజీ తరువాయి..

చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు-.. డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు- లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు- ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీ-ఎంసీ ల సామర్థంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్ట్ చేసుకుంటు-న్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్ట్ చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదుఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు- బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు.కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.



# రూ 525.36 కోట్లతో మున్నేరుకు రిటైనింగ్ నిర్మాణం

- ★పనుల ప్రగతిని రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు
- ★పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం
- ★వరంగల్ NIT నిపుణులతో నాణ్యతా పరీక్షలు
- ★రెండు వైపుల సర్వీసు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ

ఖమ్మం, సెప్టెంబర్ 2025(ప్రజాజ్యోతి): ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంకై రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపు కి గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతులు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటున్నవి. రూరల్ మండలంలో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద





ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ( Catchment area) నుండి గరిష్టంగా 10 వేల క్యూమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగు కు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది.

మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల Retaining wall నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రిటైనింగ్ వాల్ తో పాటు, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ NIT నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది.

Retaining wall పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలం లో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు, ఇండ్ల స్థలాలు కేటాయించు



టకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీటైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు నిధులు

మొదటిపేజీ తరువాయి..



అమలు చేస్తున్నదనీ, ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు- ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని వివరించారు.లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వారంలోనే (24 ÷¬ ÷ఔ నాటికి) రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధిదారులకు విడుదల చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

# బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

మొదటిపేజీ తరువాయి..

కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ- మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు- దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు- కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు-, 5,023 ఎంబీబీఎస్ సీట్లు- పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు- 1,18,190కి, పీజీ సీట్లు- 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు.

# మన బతుకమ్మ 2025 పూర్తి వీడియో పాట విడుదల

## తెలంగాణ గ్రాండ్ ఫ్లవర్ ఫెస్టివల్ తెరపై చిత్రీకరించబడింది

హైదరాబాద్, సెప్టెంబర్ 2025(ప్రజాజ్యోతి): తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సమర్పించిన మన బతుకమ్మ 2025 పూర్తి పాట వీడియో అధికారికంగా విడుదలైంది, ఇది సంగీతం మరియు




దృశ్యాల ద్వారా పండుగ యొక్క సాంస్కృతిక ఉత్సాహాన్ని జీవం పోస్తుంది. తెలంగాణ ప్రభుత్వం మద్దతు ఇచ్చిన ఈ చొరవ, ప్రపంచంలోని పూల పండుగలలో అత్యంత చారిత్రక వారసత్వాలలో ఒకటైన బతుకమ్మ పండుగ యొక్క గొప్పతనాన్ని దృశ్యమానంగా సంగ్రహించడానికి అంకితమైన ప్రయత్నం.

పువ్వుల నుండి ప్రేరణ పొందిన లయబద్ధమైన బీట్స్ నుండి మహిళలు ఐక్యంగా జరుపుకునే రంగుల దృశ్యాలు వరకు, గీతం బతుకమ్మ యొక్క ఆత్మను ప్రతిబింబిస్తుంది. ఈ వీడియో ఇప్పటికే ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేసింది, వారు దీనిని "తెలంగాణ సంస్కృతి యొక్క కళాఖండం" మరియు "ప్రతి ఇంటి ఈ సీజన్‌తో జరుపుకునే పాట" అని అభివర్ణించారు.

గీతం వెనుక సృజనాత్మక ప్రకాశం
సాహిత్యం: గోరటి వెంకన్న
సంగీతం: సురేష్ బొబ్బిలి
గాత్రాలు: అదితి భావరాజు, మంగ్లీ మరియు గోరటి వెంకన్న
కొరియోగ్రఫీ: ఈశ్వర్ పెంటి (ప్రేమలో ఫేమ్)
దర్శకత్వం: బద్రప్ప గాజుల
సినిమాటోగ్రఫీ: శ్యామ్ దుపాటి | రెండవ కెమెరా: ఉదయ్ గుర్రాల
సమర్పణ మరియు నిర్మాత: బూసం జగన్ మోహన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ARROW ADVERTISING INDIA PVT LTD మరియు East Fx

ఒక సాంస్కృతిక నివాళి

సాంప్రదాయ నృత్యరూపకల్పన, ఉత్తేజకరమైన సాహిత్యం మరియు సినిమాటిక్ విజువల్స్‌ను మిళితం చేయడం ద్వారా, మన బతుకమ్మ 2025 కేవలం ఒక పండుగ గీతం కంటే ఎక్కువగా మారింది. ఇది మహిళల గౌరవాన్ని గౌరవించే, సమాజ బంధాలను బలోపేతం చేసే మరియు తెలంగాణ యొక్క అత్యంత ప్రసిద్ధ పండుగ వారసత్వాన్ని జరుపుకునే సాంస్కృతిక నివాళి

# తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్‌గా తెలుగుతల్లి ఫ్లై ఓవర్

మొదటిపేజీ తరువాయి..

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ- సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగింది. కమిటీ- సమావేశంలో 14 ఎజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్ లకు స్టాండింగ్ కమిటీ- ఆమోదం తెలిపింది. 'స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం - సాయి నగర్ ఆర్చ్ నుండి టి.ఐ.ఎఫ్.ఆర్ కాంపౌండ్ వాల్ కల్వర్ట్ వరకు, వార్డు నం.3లోని కృష్ణారెడ్డి నగర్ రోడ్ నం.1, రోడ్డు నం.2, కాప్రా సర్కిల్, చర్లపల్లి లో రూ.285.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించేందుకు కార్పొరేషన్‌కు సిఫార్సు - పరిపాలన ఆమోదం కోరబడింది. సీసీ రోడ్డు నిర్మాణం - అల్వల్ సర్కిల్ వార్డు నం.133లో హై -టె-న్షన్ లైన్ మార్గంలో వి.బి.ఆర్ గార్డెన్స్ నుండి ఎస్.ఎన్. రెడ్డి ఎన్ క్లేవ్ వరకు 2025-26 ఆర్థిక సంవత్సర నిధులు రూ.450.00 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మణానికి -టెండర్లు పిలిచేందుకు అనుమతి.ఇచ్చింది. కాప్రా సర్కిల్ వార్డు నం. 2 లో భవాని నగర్ నుండి బావి బజార్ నాలా మీదుగా ఇ.టి.డి.సి నార్త్ కమలా నగర్ నాలా వరకు రూ.395.00 లక్షల వ్యయంతో చేపట్టనున్న 'ఆర్‌సిసి బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి కార్పొరేషన్‌కు సిఫార్సు - పరిపాలన ఆమోదించారు. మల్కాజిగిరి సర్కిల్, డివిజన్ 136లో ఆర్‌కే పురం ÷-లఫ్లైఓవర్ కింద స్పోర్ట్స్ జోన్ ఆపరేషన్, నిర్వహణ బాధ్యతలను అనుభవజ్ఞులైన ఏజెన్సీకి అప్పగించేందుకు -ఆమోదించారు. మూసాపేటలోని కెపిహెచ్‌బి మల్టీపర్పస్ స్పోర్ట్ కాంప్లెక్స్ లో వివిధ స్పోర్ట్స్ కార్యకాలపాలకు యూజర్ చార్జీలు ఫిక్స్ చేయడం కోసం ఆమోదం కొరకు సమర్పణ. బండ్లగూడ మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకానికి అనుమతి కోరింది. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ- సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# సమాజ సేవే పరమావధిగా డాక్టర్ బీఎన్ రావు

## బీఎన్ రావు ఫౌండేషన్ పేరుతో సేవలు

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల బరిలో దిగే అవకాశం!

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 24( ప్రజాజ్యోతి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు చేరువవుతున్నారు.. వివరాల్లోకి వెళ్తే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో 1957వ సంవత్సరంలో వెంకటరావు పాపమ్మ దంపతులకు జన్మించారు. బాల్యం నుండి ఇంటర్ వరకు జగిత్యాలలో చదివి ఎం.బి.బి.ఎస్, ఎం.డి. ఉస్మానియా విశ్వవిద్యాలయములో చదువు పూర్తి చేశారు. కొంత కాలంహైదరాబాద్ లోని నిమ్స్, నీలోఫర్ హాస్పిటల్ లో పని చేశారు. కరీంనగర్ లో 2005 సం.లో జయ హాస్పిటల్ నెలకొల్పి తనవంతుగా పేదవారికి వైద్య సేవలు అందిస్తున్నారు. 2022-23 సంవత్సరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు.రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పెండింగులో ఉన్న మెడికోల స్కాలర్ షిప్ లను ఇప్పించారు. 200 పైగా గ్రామాలను దత్తత తీసుకొని వైద్యసేవలం దించారు.

### బీఎన్ రావు ఫౌండేషన్ తో సేవలు:


డా.బి.ఎన్. రావు వైద్యుడు మాత్రమె కాని పేద ప్రజానీకానికి తన వంతు సేవ చేయాలనే తపన వెంటాడుతుండేది. 2016 సం.లో బి.ఎన్.రావు ఫౌండేషన్ పేరుతొ ఒక స్వచ్ఛంద సంస్థను నెలకొల్పారు. కరోన సమయంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బి.ఎన్.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాస్కులు, సానిటైజర్లు అందజేశారు. కోవిడ్ సమయములో మృతుల కుటుంబాలకు తన వంతు ఆర్థికంగా సహాయాన్ని అందించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గ్రంధాలయలలో ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తో పాటు పుస్తకాలను అందించారు. మహిళలకు న్యాక్, బి.ఎన్.రావు ఫౌండేషన్ ఆధ్వర్యములో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి,ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నారు. అంతే కాకుండా విజయ, కె.సి. డయాగ్నోస్టిక్ సెంటర్ యాజమాన్యాలతో మాట్లాడి నిరుపేద రోగులకు స్కానింగ్, రక్త పరీక్షలకు బి.ఎన్.రావు ఫౌండేషన్ ద్వారా 40% రాయితీ కల్పిస్తున్నారు.

### కరీంనగర్ పార్లమెంటు బరిలో దిగేందుకు సన్నద్ధం!?

గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి.ఎన్.రావును బి.ఆర్.ఎస్. అధిష్ఠానం బరిలో దించుతారనే ప్రచారం జోరందుకుంది. కానీ బి.ఆర్.ఎస్. పార్టీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించకపోవడంతో బి.ఎన్.రావు అసంతృప్తికి లోనయ్యారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బి.ఎన్.రావు ఫౌండేషన్ ద్వారా కార్యక్ర మాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. కె.సి.ఆర్., కె.టి.ఆర్, హరీష్ రావు ల అండదండలు ఉన్నాయని బి.ఎన్.రావు సన్నిహితులు చర్చింకుంటున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ వైద్యుల మద్దతు పుష్కళంగా ఉంది. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ బి.ఎన్.రావు ఫౌండేషన్ ఆధ్వర్యములో కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని మండల కెంద్రాలలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ఉన్నారు.

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. అధిష్టానం టికెట్ కేటాయిస్తే కరీంనగర్ పార్లమెంటు బరిలో బి.ఎన్.రావు గెలిచే అవకాశం ఉందని అతని సన్నిహితులు అనుకుంటున్నారు. ఏది, ఏమైనా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నుండి పాత అభ్యర్థినే దించుతారా లేదా కొత్త అభ్యర్థిని నిలబెడుతారా వేచి ఉండాల్సిందే.

ఆయన ఒక ప్రముఖ వైద్యనిపుణులు పేద ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన కలిగిన నాయకుడు కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాకుండా తెలంగాణ వ్యాప్తంగా వైద్యులకు ప్రముఖ రుమటాలజిస్ట్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ బి.యన్ రావు (బండారి నరేందర్ రావు) తెలియని వారు ఉండరు.చిన్నప్పటినుండే సమాజానికి ఏదోరకంగా సేవ చేయాలన్న అభిలాష అతన్ని డాక్టర్ని చేసింది అంతటితో ఆగక డాక్టర్ బి.ఎన్ రావు ఫౌండేషన్ పేరుతో నిరుపేద ప్రజలకు తన వంతుగా సహాయం అందిస్తున్నారు బి ఎన్ రావు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967